# జనం
## రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 342, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజీలు : 08, వెల రూ. 5రూ/ మంగళవారం -15 - ఏప్రిల్ - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## రాజకీయ రంగ ప్రవేశానికి సిద్ధమవుతున్న ప్రియాంక గాంధీ భర్త



- రాబర్ట్ వాద్రా ఈ ప్రకటనపై కాంగ్రెస్ పార్టీ నుంచి ఇంకా ఎలాంటి స్పందన లేదు
- గాంధీ కుటుంబంతో తనకున్న అనుబంధం వల్లే రాజకీయాలతో సుదీర్ఘ అనుబంధం ఉంది

## బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రధాని యూనస్ కు హసీనా వార్నింగ్




- దేశ స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రను మార్చే ప్రయత్నం జరుగుతోందని ఆగ్రహం
- స్వేచ్ఛ కోసం ప్రాణత్యాగం చేసిన వారిని అవమానిస్తున్నారని మండిపాటు
- నిప్పుతో చెలగాటం ఆడుతున్నావంటూ యూనస్ ను హెచ్చరించిన మాజీ ప్రధాని

## అమెరికాకు చైనా షాక్ కీలక లోహాల ఎగుమతి నిలిపివేత

- అమెరికాతో వాణిజ్య యుద్ధం నేపథ్యంలో కీలక లోహాల ఎగుమతి నిలిపివేసిన చైనా




- అరుదైన భూ లోహాలు, అయస్కాంతాలపై ఆంక్షలు
- రక్షణ, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్ రంగాలపై తీవ్ర ప్రభావం

# 2019-24 మధ్య భయంకర రాజకీయాన్ని చూశా

## ప్రతిష్ఠాత్మక వర్సిటీలు అమరావతికి తరలివస్తున్నాయి

- అంబేడ్కర్ విదేశీ విద్యా దీవెనను మళ్లీ ప్రారంభిస్తాం
- "కుల వివక్షకు వ్యతిరేకంగా అంబేడ్కర్ పోరాడారు. రాజ్యాంగంలో హక్కులను అంబేడ్కర్ పొందుపరిచారు
- దళితులకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుంది
- పేదలకు అండగా ఉంటానని అందరికీ హామీ ఇస్తున్నా





పొన్నెకల్లు: అంబేడ్కర్ విదేశీ విద్యా దీవెనను మళ్లీ ప్రారంభిస్తామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. గుంటూరు జిల్లా తాడికొండ మండలం పొన్నెకల్లులో ఆయన పర్యటించారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా వేడుకల్లో పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. "కుల వివక్షకు వ్యతిరేకంగా అంబేడ్కర్ పోరాడారు. రాజ్యాంగంలో హక్కులను అంబేడ్కర్ పొందుపరిచారు. దళితులకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుంది. ఎస్సీ వర్గానికి చెందిన వ్యక్తిని లోక్‌సభ స్పీకర్‌గా చేసిన పార్టీ తెదేపా. దళితుల హక్కులు కాపాడాలని ఆదేశాలు ఇచ్చాం. సొంతూరిలోనే బంగారు భవిష్యత్తు ఉందని యువత ప్రస్తుతం భావిస్తున్నారు. పేదలకు అండగా ఉంటానని అందరికీ హామీ ఇస్తున్నా. ప్రతిష్ఠాత్మక వర్సిటీలు అమరావతికి తరలివస్తున్నాయి. సబ్‌ప్లాన్ ద్వారా దళితుల అభివృద్ధికి కృషి చేస్తాం. రెసిడెన్షియల్ స్కూళ్లలో మెరుగైన భోజనం, నాణ్యమైన విద్యను అందిస్తున్నాం.

మిగతా.. 2లో

# మతవాదులను సంతృప్తి పరిచిన కాంగ్రెస్...?

ఓటు బ్యాంకు రాజకీయాల కోసం కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని దుర్వినియోగం చేసింది

కాంగ్రెస్ మతవాదులను సంతృప్తి పరచిందనడానికి వక్ఫ్ చట్టమే రుజువు

లక్షల హెక్టార్ల భూమిని వక్ఫ్ పేరుతో దక్కించుకున్నారు




వీటితో పేద ముస్లింలు ఏనాడూ ప్రయోజనం పొందలేదు

ఢిల్లీ: రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ హర్యానాలో పలు అభివృద్ధి పథకాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన ర్యాలీలో ప్రధాని మోదీ కాంగ్రెస్‌పై ఆరోపణల దాడి చేశారు. వక్ఫ్ (సవరణ) చట్టంపై తమ వైఖరి వెల్లడించడం ద్వారా కాంగ్రెస్ పార్టీ మతవాదులను సంతృప్తి పరచిందని ప్రధాని మోదీ ఆరోపించారు.

మిగతా.. 2లో

## ముసాయిదాను వెంటనే ప్రజాభిప్రాయానికి అందుబాటులో ఉంచాలి

### ముసాయిదాలో పొందుపరిచిన అంశాలపై తుది కసరత్తు చేయాలి

అన్నింటినీ పరిగణనలోకి తీసుకొని ఈనెల 25వ తేదీ నాటికి బిల్లు తుది ముసాయిదాను సిద్ధం చేయాలి



హైదరాబాద్:గిగ్ వర్కర్లకు భద్రత కల్పించడానికి ఉద్దేశించిన బిల్లు ముసాయిదాను వెంటనే ప్రజాభిప్రాయానికి అందుబాటులో ఉంచాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే సలహాలు, సూచనలు, అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని తుది ముసాయిదాను రూపొందిం చాలని సూచించారు. గిగ్ వర్కర్లు, యూనియన్ల ప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్

మిగతా.. 2లో

## అడవులపై బుల్డోజర్లు నడిపించడంలో తెలంగాణ సర్కార్ బిజీగా ఉంది



మేం పర్యావరణాన్ని కాపాడుతుంటే.. వాళ్లు అటవీ సంపదను నాశనం చేస్తున్నారు ప్రకృతి నష్టం,జంతువులకు ప్రమాదం

'ప్రకృతిని ధ్వంసం చేసి వన్యప్రాణులను చంపుతున్నారు కంచ గచ్చిబౌలి భూములపై ప్రధాని మోదీ సంచలన వ్యాఖ్యలు

హర్యానా: కంచ గచ్చిబౌలి భూములపై ప్రధాని మోదీ సంచలన వ్యాఖ్యలు చేశారు. 'ప్రకృతిని ధ్వంసం చేసి వన్యప్రాణులను చంపుతున్నారు. అడవులపై బుల్డోజర్లు నడిపించడంలో తెలంగాణ సర్కార్ బిజీగా ఉంది. మేం పర్యావరణాన్ని కాపాడుతుంటే.. వాళ్లు అటవీ

మిగతా.. 2లో

# రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు

## ఎస్సీ వర్గీకరణను అమలు చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ



- జీవో మొదటి కాపీనీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందించినట్లు వెల్లడి
- భారీస్థాయిలో ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వబోతున్నామన్న దామోదర
- తెలంగాణలో మూడు గ్రూపులుగా ఎస్సీ వర్గీకరణ..

హైదరాబాద్: సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన అనంతరం ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను వేగవంతం చేశామని, మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసుకొని ముందుకు వెళ్లామని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కొన్ని వేల విజ్ఞప్తులు వచ్చాయని, వాటిని క్షుణ్ణంగా అధ్యయనం చేశామని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు తర్వాత ఎస్సీ వర్గీకరణను అమలు చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అని ఆయన పేర్కొన్నారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన జీవోను విడుదల చేసి, మొదటి కాపీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందజేసినట్లు వారు చెప్పారు. ఎస్సీ వర్గీకరణపై గతంలో అసెంబ్లీలో

మిగతా.. 2లో



## బీజేపీ, ఆరెస్సెస్‌లు అంబేద్కర్‌కు శత్రువులు.. గౌరవం మాటలకే : మల్లికార్జున్ ఖర్గే

అంబేద్కర్ పైన నరేంద్రమోదీ ప్రభుత్వానికి, బీజేపీకీ, ఆరెస్సెస్‌కు గౌరవం లేదు

ఆయన ఆశయాలను నెరవేర్చే ఉద్దేశం ఈ ప్రభుత్వానికి లేదు

1952 ఎన్నికల్లో అంబేద్కర్ ఓటమికి ఎస్ఏ డాంగే, వీడీ సావర్కర్‌లు కారణం

## అప్పటి నోటిఫికేషన్‌లకు ఎస్సీ రిజర్వేషన్లు వర్తించవు

తెలంగాణలో విద్య, ఉద్యోగ అవకాశాల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తాం



ఎస్సీ వర్గీకరణ అమలు చరిత్రాత్మకమైనది

త్వరలోనే అన్ని నోటిఫికేషన్లు ఎస్సీ రిజర్వేషన్ల అమలుతో విడుదల అవుతాయి

హైదరాబాద్: తెలంగాణలో విద్య, ఉద్యోగ అవకాశాల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామన్నారు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి. ఎస్సీ వర్గీకరణ అమలు చరిత్రాత్మకమైనదని చెప్పుకొచ్చారు. ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్లు అమలవుతాయని స్పష్టం చేశారు. త్వరలోనే అన్ని నోటిఫికేషన్లు

మిగతా.. 2లో



## 'నాడు 74.. నేడు 150'..

హిసార్- అయోధ్య విమాన ప్రారంభోత్సవంలో ప్రధాని మోదీ

2014కు ముందు దేశంలో 74 ఎయిర్‌పోర్టులు మాత్రమే ఉండేవి

ప్రతీయేటా విమాన ప్రయాణికుల సంఖ్య అంతకంతకూ పెరుగుతుంది

దేశంలోని పలు విమానయాన సంస్థలు 2000 ఎయిర్‌క్రాఫ్ట్‌లకు ఆర్డర్ ఇచ్చాయి

## రాజధానికి మరో 44 వేల ఎకరాలు కావాలంట...




- చంద్రబాబుపై షర్మిల విమర్శలు
- ఏపీ రాజధాని విస్తరణకు ప్రభుత్వం ఆలోచన
- మరో 44 వేల ఎకరాలు కావాలంటున్నారని షర్మిల ధ్వజం
- అంత అవసరం ఏమొచ్చిందని ప్రశ్న

## ఆ ఒక్కసారి నేను మోసపోయాను... నేను కరెక్ట్ గా అనలైజ్ చేసుంటే మరోలా ఉండేది



నాడు గొడ్డలిపోటును గుండెపోటు అని నమ్మానని వెల్లడి

ఆ చిన్న తప్పుకు రాష్ట్రం భారీ మూల్యం చెల్లించిందని ఆవేదన

ఓ దళిత బైక్ మెకానిక్ కు చంద్రబాబు ఆత్మీయ భరోసా...!

గుంటూరు జిల్లా పొన్నెకల్లులో సీఎం చంద్రబాబు పర్యటన

ఓ దళిత బైక్ మెకానిక్ తో ఆత్మీయ సంభాషణ

### 2019-24 మధ్య భయంకర

# రాజకీయాన్ని చూశా

మొదటి పేజి తరువాయి




రెసిడెన్షియల్ స్కూళ్లలో మెరుగైన భోజనం, నాణ్యమైన విద్యను అందిస్తున్నాం. దళితులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. వారికి 8 లక్షల ఎకరాలను తెదేపా ప్రభుత్వం గతంలో పంపిణీ చేసింది" అని చంద్రబాబు తెలిపారు. అంతకుముందు గ్రామంలో అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. అంబేడ్కర్ చిత్రపటాల ప్రదర్శనను తిలకించారు. అనంతరం పీ4 కార్యక్రమాల లబ్ధిదారులతో చంద్రబాబు సమావేశమయ్యారు. మార్గదర్శులు, బంగారు కుటుంబం లబ్ధిదారులతో ముఖాముఖి నిర్వహించారు. స్వయం సహాయక సంఘాల మహిళలతో సీఎం మాట్లాడి కష్టసుఖాలు తెలుసుకున్నారు. "విదేశీ విద్యాదీవెన కోసం గతంలో రూ.467 కోట్లు ఖర్చు చేశాం. కానీ, వైకాపా హయాంలో కేవలం 437 మందికే అవకాశం కల్పించారు. ఎస్సీల ఆదాయం పెంచే దిశగా ప్రత్యేక కార్యక్రమాలు చేస్తున్నాం. సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగిన వారు పేదలను ఆదుకోవాలి. విజన్ 2047 ద్వారా స్వర్ణాంధ్రప్రదేశ్ సాధన కోసం కృషి చేస్తున్నాం. ప్రపంచంలో చాలా మంది తెలుగువారు ఉన్నారు. ప్రవాసాంధ్రులు రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలి. మార్గదర్శి, బంగారు కుటుంబంలో అందరూ భాగస్వాములు కావాలి. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో పేదరిక నిర్మూలన కోసం పీ4 తెచ్చాం. ప్రైవేటు భాగస్వామ్యంతో పేదల జీవితాలు మార్చడం కోసం పనిచేస్తున్నాం. పొన్నెకల్లులో ఇంకా 300 మందికి మరుగుదొడ్లు లేవు, 6 నెలల్లో నిర్మిస్తాం. తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం" అని చంద్రబాబు అన్నారు.

2019-24 మధ్య భయంకర రాజకీయాన్ని చూశా

ఎప్పుడూ చూడని భయంకర రాజకీయాన్ని 2019-24 మధ్య చూశానని సీఎం చంద్రబాబు అన్నారు. చివరకు తాను కూడా బయటకు రాలేని పరిస్థితి కల్పించారని ధ్వజమెత్తారు. జగన్ హెలికాప్టర్‌లో వస్తుంటే కిందనున్న చెట్లను నరికివేశారని గుర్తు చేశారు. ప్రజల అభిమానంతో తెదేపా తరపున 94శాతం అభ్యర్థులు గెలిచారని, చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమాన్ని అందిస్తున్న ప్రభుత్వం తమదని చంద్రబాబు తెలిపారు.

## రాజధానికి మరో 44 వేల ఎకరాలు కావాలంట...

అమరావతి: రాజధాని అమరావతి అంశంలో ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర సందేహాలు వ్యక్తం చేశారు. గతంలో రాజధాని నిర్మాణం కోసం సమీకరించిన సుమారు 34 వేల ఎకరాల భూమి వినియోగంపై స్పష్టత ఇవ్వకుండా, కొత్తగా వేల ఎకరాలు సేకరించాల్సిన అవసరం ఏమొచ్చిందని ఆమె ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో ల్యాండ్ పూలింగ్ ద్వారా, ఇతర మార్గాల్లో సేకరించిన 34 వేల ఎకరాల్లో అసలు ఏం అభివృద్ధి జరిగిందో చెప్పాలని షర్మిల డిమాండ్ చేశారు. "ఆలూ లేదు చూలు లేదు కొడుకు పేరు సోమలింగం అన్నట్లుంది ఏపీ సీఎం చంద్రబాబు తీరు. రాజధాని అమరావతి పేరుతో సేకరించిన 34 వేల ఎకరాల్లో అభివృద్ధికే దిక్కులేదు. పునరుజ్జీవనం పేరుతో ఇప్పుడు మరో 44 వేల ఎకరాలు అర్జెంటుగా అవసరం వచ్చిందట. అందులో అద్భుత ప్రపంచం కడతాడట. అరచేతిలో వైకుంఠం చూపించడం, ఏ1 పేరుతో గ్రాఫిక్స్ మాయ చేయడం, లేనిది ఉన్నట్లు నమ్మించడం ఒక్క బాబు గారికే తెలిసిన విద్య. రాజధాని విస్తరణ పేరుతో, విలువైన రైతుల భూములను మళ్ళీ తక్కువకే కాజేసి, తన అనుయాయులకు కట్టబెట్టి, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలని చూసే కుట్ర తప్ప మరోటి కాదు. కూటమి ప్రభుత్వానికి భూ దోపిడీపై పెట్టే శ్రద్ధ... ప్రజా రాజధాని అమరావతి నిర్మాణంపై పెట్టడం లేదు. సేకరించిన భూముల్లో ముందు రాజధాని కట్టాలన్న చిత్తశుద్ధి అసలే లేదు. ముఖ్యమంత్రి చంద్రబాబును కాంగ్రెస్ పార్టీ పక్షాన సూటిగా ప్రశ్నిస్తున్నాం. రాజధాని విస్తరణకు భూములు సేకరించడం తప్పు కాదు. అఖండ అమరావతికి మోకాలడ్డడం మా ఉద్దేశం అంతకన్నా కాదు. కానీ సేకరించిన 34 వేల ఎకరాల్లో అసలు రాజధాని ఎక్కడ? కూలిపోయే స్థాయిలో ఉన్న తాత్కాలిక కట్టడాలు, ఎటు చూసినా పాడుబడిన భూములు... ఇదేనా ఆంధ్రుల ఆత్మగౌరవం? సింగపూర్ ను తలదన్నే ఆకాశ హర్మ్యాలు ఎక్కడ? రాజధానిని ముందు నిలబెట్టకుండా... ఒక రూపం అంటూ తీసుకురాకుండా... చిత్రాలతో విచిత్రాలు చేస్తూ... ఇప్పుడే 44 వేల ఎకరాలు అదనంగా గుంజుకోవడం అంటే మరో నాలుగు మండలాల రైతులను మోసం చేస్తున్నట్లు కాదా? ఫేజ్-1 లో సేకరించిన 34 వేల ఎకరాల్లో 2 వేల ఎకరాలు మిగలడం ఏంటి? సీడ్ క్యాపిటల్ కి పోను మిగిలిన 20 వేలకు పైగా ఎకరాలు, 15 వేల ఎకరాల ప్రభుత్వ భూమి ఎవరికిచ్చారు? ఏ సంస్థలకు కేటాయించారు? ఏ ప్రాతిపదికన భూములు ఇచ్చారు?... ఈ ప్రశ్నలకు చంద్రబాబు సమాధానం చెప్పాలి. 34 వేల ఎకరాలపై వెంటనే పూర్తి స్థాయి శ్వేతపత్రం విడుదల చేయాలి" అని షర్మిల డిమాండ్ చేశారు.

## ముసాయిదాను వెంటనే
## ప్రజాభిప్రాయానికి అందుబాటులో ఉంచాలి

మొదటి పేజి తరువాయి



గిగ్ వర్కర్లు, యూనియన్ల ప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. గిగ్ వర్కర్లకు ఉద్యోగ భద్రత, బీమా సదుపాయం, ఇతర హక్కులను కల్పించేలా కార్మిక శాఖ రూపొందించిన ముసాయిదా "తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్ ఫామ్ వర్కర్స్ బిల్లు"లో పొందుపరిచిన అంశాలను అధికారులు సమావేశంలో ముఖ్యమంత్రికి వివరించారు. ముసాయిదాలో ముఖ్యమంత్రి పలు మార్పులు చేర్పులను సూచించారు. కార్మికుల భద్రతకు ప్రాధాన్యతను ఇవ్వటంతో పాటు కంపెనీలు, అగ్రిగేటర్లకు మధ్య సమన్వయం, సుహృద్భావం ఉండేలా కొత్త చట్టం ఉండాలని చెప్పారు. ఈ బిల్లు ముసాయిదాను వెంటనే ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచి, ప్రజాభిప్రాయాన్ని సేకరించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఫుడ్ డెలివరీ, క్యాబ్స్ డ్రైవర్లు, ప్యాకేజ్ డెలివరీల్లో దాదాపు 4 లక్షల మంది గిగ్ వర్కర్లు పని చేస్తున్నారని, అన్ని వర్గాల నుంచి సలహాలు, సూచనలు, అభ్యంతరాలను స్వీకరించాలని సూచించారు. ముసాయిదాలో పొందుపరిచిన అంశాలపై తుది కసరత్తు చేయాలని, అన్నింటినీ పరిగణనలోకి తీసుకొని ఈనెల 25వ తేదీ నాటికి బిల్లు తుది ముసాయిదాను సిద్ధం చేయాలని ఆదేశించారు. నిర్ణీత గడువులోగా ఈ ప్రక్రియ పూర్తి చేసే అంతర్జాతీయ కార్మిక దినోత్సవమైన మే డే రోజున ఈ బిల్లును అమల్లోకి తెచ్చేందుకు ఏర్పాట్లు చేయాలని చెప్పారు. గిగ్ వర్కర్లు, ప్లాట్ ఫామ్ వర్కర్ల భద్రతకు చట్టం తెస్తామని ఎన్నికలకు ముందే హామీ ఇచ్చిన విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. దేశంలోనే మొదటి సారిగా గిగ్ వర్కర్లకు ప్రమాద బీమాను అమలు చేశామని చెప్పారు. గిగ్, ప్లాట్ ఫాం వర్కర్లు మరణిస్తే రూ.5 లక్షల ప్రమాద బీమాను అందించేలా 2023 డిసెంబర్ 30న ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. కొత్తగా అమలు చేసే చట్టం కూడా దేశానికి తెలంగాణ మార్గదర్శకంగా ఉండాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్ , పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి , రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### అడవులపై బుల్డోజర్లు నడిపించడంలో

## తెలంగాణ సర్కార్ బిజీగా ఉంది

మొదటి పేజి తరువాయి



వాళ్లు అటవీ సంపదను నాశనం చేస్తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అటవీ భూములను నాశనం చేస్తుంది. బీజేపీ చెత్త నుంచి మంచి పనులు చేయాలని చూస్తుంటే కాంగ్రెస్ ఉన్న అడవులను నాశనం చేస్తుంది. ప్రకృతి నష్టం,జంతువులకు ప్రమాదం జరుగుతుంది. అటవీ భూముల్లో బుల్డోజర్లు నడుపుతుంది. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ప్రజలకు నమ్మక ద్రోహం జరుగుతుంది. హిమాచల్ ప్రదేశ్‌లో ప్రజల ఆందోళనతో అభివృద్ధి కుంటు పడింది. కర్ణాటకలో విద్యుత్ నుంచి పాల వరకు, బస్సు కిరాయి వరకు అన్ని రేట్లు పెరుగుతున్నాయి. కర్ణాటక ప్రభుత్వం రేట్లు, పన్నులు పెంచింది. కాంగ్రెస్ కర్ణాటక ప్రభుత్వాన్ని అవినీతిలో నెంబర్ వన్ చేసింది. సత్యం ఆధారంగా, ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని కాపాడుతూ బీజేపీ ముందుకు వెళ్తోంది. వికసిత్ భారత్ కోసం బీజేపీ పనిచేస్తోందని వ్యాఖ్యానించారు.

కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాలపై వివాదం

ప్రకృతి నడుమ ప్రశాంతంగా ఉండే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో అలజడి రేగింది. కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాలపై వివాదం రేగింది. విద్యార్థులందరూ ఏకమై ఉద్యమం చేపట్టారు. విద్యార్థి సంఘాలు, విపక్షాలు వీరికి మద్దతు పలకడంతో ఈ వ్యవహారం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యింది. చివరికి సుప్రీం కోర్టుకు చేరింది. అత్యున్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు కేంద్ర సాధికార కమిటీ హెచ్‌సీయూలో వివాదాస్పద భూముల పరిశీలనకు వచ్చింది.ఈ నేపథ్యంలో కంచ గచ్చిబౌలి భూములపై ప్రధాని మోదీ స్పందించారు.

### మతవాదులను సంతృప్తి

# పరిచిన కాంగ్రెస్...?

మొదటి పేజి తరువాయి



వక్ఫ్ (సవరణ) చట్టంపై తమ వైఖరి వెల్లడించడం ద్వారా కాంగ్రెస్ పార్టీ మతవాదులను సంతృప్తి పరచిందని ప్రధాని మోదీ ఆరోపించారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని దుర్వినియోగం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ మతవాదులను సంతృప్తి పరచిందనడానికి వక్ఫ్ చట్టమే రుజువు అని అన్నారు. లక్షల హెక్టార్ల భూమిని వక్ఫ్ పేరుతో దక్కించుకున్నారని, వీటితో పేద ముస్లింలు ఏనాడూ ప్రయోజనం పొందలేదని మోదీ పేర్కొన్నారు. ఇక్కడ లాభపడింది భూ మాఫియానే అని అన్నారు. ఈ దోపిడీ ఇకపై కొత్త చట్టంతో ఆగిపోతుందని, సవరించిన వక్ఫ్ చట్టం ప్రకారం వక్ఫ్ బోర్డు ఏ ఆదివాసీ భూమినీ క్లెయిమ్ చేయలేదని అన్నారు. ఇదే నిజమైన సామాజిక న్యాయమని, దీంతో పేద ముస్లింలు తమ హక్కులను కాపాడుకోగలుగుతారని ప్రధాని మోదీ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ దార్శనికతకు ద్రోహం చేసిందని, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, ఓబీసీలను రెండవ తరగతి పౌరులుగా చూస్తోందని ప్రధాని మోదీ ఆరోపించారు. డాక్టర్ అంబేద్కర్ పేదలు, వెనుకబడిన వర్గాలకు గౌరవం ఇవ్వాలని కలలు కన్నారని, కానీ కాంగ్రెస్ ఓటు బ్యాంకు రాజకీయాల వైరస్‌ను వ్యాప్తి చేసి, అంబేదర్కర్ దార్శనికతకు అడ్డుకట్ట వేసిందని ప్రధాని పేర్కొన్నారు. వారు అంబేద్కర్ జీవించి ఉన్నప్పుడు కూడా అతనిని అవమానించారని, ఎన్నికల్లో ఓడిపోయేలా చేశారని, ఆయన వారసత్వాన్ని తుడిచిపెట్టడానికి ప్రయత్నించారని ప్రధాని మోదీ తీవ్ర ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ ఉమ్మడి పౌర చట్టాన్ని అమలు చేయడాన్ని వ్యతిరేకిస్తున్నదని, ఉత్తరాఖండ్‌లో ఇప్పుడు లౌకిక పౌర కోడ్ అమలులో ఉందని, కాంగ్రెస్ ఇప్పటికీ దానిని వ్యతిరేకిస్తున్నదని ప్రధాని ఆరోపించారు. ప్రధాని వ్యాఖ్యలకు ప్రతిస్పందించిన కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ అంబేద్కర్ ఆదర్శాలపై తమ పార్టీ ట్రాక్ రికార్డ్‌ను సమర్థించుకుంటూ, బీజేపీ చారిత్రక వంచనకు పాల్పడిందని ఆరోపించారు. ఇలాంటివారు అప్పట్లో బాబా సాహెబ్‌కు శత్రువులని, నేటికీ అలాగే ఉన్నారన్నారు. బాబాసాహెబ్ బౌద్ధమతాన్ని స్వీకరించినప్పుడు ఆయన అంటరానివాడిగా మారారని వారు ఆరోపించారని ఖర్గే పేర్కొన్నారు. నాడు ఆయనను హిందూ మహాసభ వ్యతిరేకించిందని అన్నారు. మహిళా చట్టంలో రిజర్వేషన్ కల్పించి, సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ చేసిన ప్రయత్నాలను ఖర్గే గుర్తు చేశారు.

## రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు

మొదటి పేజి తరువాయి



ఎస్సీ వర్గీకరణపై గతంలో అసెంబ్లీలో అన్ని పార్టీల వారు మాట్లాడారని, కానీ ఏ ఒక్క పార్టీ కూడా దీనిని ముందుకు తీసుకువెళ్లలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ ప్రక్రియను ప్రారంభించామని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ అమల్లోకి వస్తుందని దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. దళితుల్లో సామాజిక, ఆర్థిక వ్యత్యాసాలు ఉండకూడదని ఆకాంక్షించారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసుకున్నట్లు ఆయన వెల్లడించారు. కొన్ని వేల విజ్ఞప్తులను స్వీకరించి వాటిని అధ్యయనం చేశామని అన్నారు. విద్య, ఉద్యోగాల్లో ఇకపై వచ్చే నోటిఫికేషన్లకు ఎస్సీ వర్గీకరణ అమలవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ రోజు నుంచి భారీ స్థాయిలో ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వనున్నట్లు ఆయన ప్రకటించారు.

తెలంగాణలో మూడు గ్రూపులుగా ఎస్సీ వర్గీకరణ.. రిజర్వేషన్లు ఇలా..

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అంబేదర్క్ జయంతి సందర్భంగా రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఇక, ఎస్సీ వర్గీకరణలో భాగంగా ప్రభుత్వం.. 56 ఎస్సీ కులాలను మూడు గ్రూపులుగా విభజించింది.

మూడు గ్రూపుల విభజన, రిజర్వేషన్లు ఇలా..

గ్రూప్-ఏలో ఉన్న వారికి ఒక్క శాతం రిజర్వేషన్

గ్రూప్-బీలో ఉన్న వారికి 9 శాతం రిజర్వేషన్

గ్రూప్-సీలో ఉన్న వారికి 5 శాతం రిజర్వేషన్ ఇవ్వనుంది.

మరోవైపు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణతో మూడు దశాబ్దాల పోరాట ఆకాంక్షలు నెరవేరుస్తున్నాం. విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో బడుగులకు రిజర్వేషన్ల కల్పనకు చర్యలు తీసుకుంటాం. యంగ్ ఇండియా స్కూళ్ల ద్వారా నాణ్యమైన విద్య అందించే సంకల్పంతో ముందుకు సాగుతున్నాం. రైతులు, రైతు కూలీలకు ఎకరాకు రూ.12 వేల ఆర్థిక భరోసా ఇస్తున్నాం. పేదల ఆత్మగౌరవ ప్రతీకగా ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభించాం. రైతు, పేద భూమికి హక్కుపై భరోసా ఇస్తూ భూభారతికి శ్రీకారం చూడుతున్నామని అన్నారు.

### ఆ ఒక్కసారి నేను మోసపోయాను...

## నేను కరెక్ట్ గా అనలైజ్ చేసుంటే మరోలా ఉండేది

గుంటూరు : అంబేద్కర్ జయంతి సందర్భంగా గుంటూరు జిల్లా పొన్నెకల్లులో ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు. ఈ సందర్భంగా వైసీపీ నేతలపై ధ్వజమెత్తారు. గోశాలలో గోవులు చనిపోయాయంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. "గోశాలలో పశువులు చనిపోయాయంట... ఆయన (భూమన) బాధపడుతున్నాడంట! దేవుళ్లపై దాడులు చేసిన మీకు (వైసీపీ నేతలు)... ఈ రోజున వెంకటేశ్వరస్వామిపై ఇంత భక్తి వచ్చిందంటే నాకు అర్థం కావడంలేదు. మీరు ఏనాడూ వెంకటేశ్వరస్వామికి సంప్రదాయాలు పాటించిన వాళ్లు కాదు. వెంకటేశ్వరస్వామి మా ఇంటి ఇలవేల్పు. ఆయనకు అపవిత్రత కలిగించే చర్యలకు పాల్పడినప్పుడు బాధ కలుగుతుంది. అలాంటి మీరు... ఇవాళేదో జరగరానిది జరిగిపోయిందంటూ కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. ఇలాంటి కపట నాటకాలు ఇకనైనా కట్టిపెట్టండి. ఒకసారి నేను కూడా మోసపోయాను. గొడ్డలి పోటును గుండెపోటుగా నమ్మి ఆ రోజు మోసపోయాను. మీరొక్క విషయం గుర్తుపెట్టుకోవాలి... నేను గనుక అనలైజ్ చేసి కరెక్ట్ గా అర్థం చేసుకుని ఆ రోజే దోషులను అరెస్ట్ చేసుంటే ఏమై ఉండేదో! ఆ ఒక్క చిన్న తప్పుకు రాష్ట్రం భారీ మూల్యం చెల్లించాల్సిన పరిస్థితి వచ్చింది. అందుకే అవతలి వారు చేసే కుట్రలను ప్రజాచైతన్యం ద్వారా జనాల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ఉంది. లేకపోతే మళ్లీ నష్టం జరిగే అవకాశం ఉంటుంది" అని చంద్రబాబు వివరించారు.

ఓ దళిత బైక్ మెకానిక్ కు చంద్రబాబు ఆత్మీయ భరోసా... వీడియో ఇదిగో!

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ అంబేద్కర్ జయంతి సందర్భంగా గుంటూరు జిల్లా పొన్నెకల్లులో ఎస్సీ కాలనీలో పర్యటించారు. స్థానికంగా ప్రవీణ్ అనే యువకుడి బైక్ రిపేర్ షాప్ కు వెళ్లారు. బైక్ మెకానిక్ ప్రవీణ్ ను ఆత్మీయంగా పలకరించారు. అతని స్థితిగతులు అడిగి తెలుసుకున్నారు. సరైన టూల్స్ లేకుండా మెకానిక్ పని ఎలా చేస్తావు? షెడ్ ఈ విధంగా ఉంటే ఎక్కువ మంది ఎలా వస్తారు? అని ఆ యువకుడిని సీఎం చంద్రబాబు అడిగారు. అందుకే మరో చోట షాప్ పెట్టించి, నీకు మంచి టూల్స్ కూడా ఇస్తాం అని తెలిపారు. వెంటనే జిల్లా కలెక్టర్ ను పిలిచారు. యువకుడు ప్రవీణ్ కు మరో మంచి ప్లేస్ లో బైక్ మెకానిక్ షెడ్ కట్టించి, సరైన పనిముట్లు అందించాలని ఆదేశించారు. అతడికి స్కిల్ డెవలప్ మెంట్ ట్రైనింగ్ ఇప్పించాలని స్పష్టం చేశారు. ఇల్లు కూడా మంజూరు చేయాలన్నారు.

# అప్పటి నోటిఫికేషన్‌లకు
# ఎస్సీ రిజర్వేషన్లు వర్తించవు

మొదటి పేజి తరువాయి



త్వరలోనే అన్ని నోటిఫికేషన్లు ఎస్సీ రిజర్వేషన్ల అమలుతో విడుదల అవుతాయని తెలిపారు. ఇదే సమయంలో గత ఏడాది ఫస్ట్ ఆగస్టు కు ముందు ఇచ్చిన నోటిఫికేషన్లకు ఈ రిజర్వేషన్లు వర్తించవు అని కార్లిటీ ఇచ్చారు. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేసింది. ఈ జీవో తొలి కాపీని మంత్రులు సీఎం రేవంత్ రెడ్డికి సచివాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా సచివాలయంలో మంత్రులతో కలిసి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ..'ఎస్సీ రిజర్వేషన్లపై ఉపాధి, ఉద్యోగ అవకాశాలు అమలు అవుతాయి. సుప్రీంకోర్టు జడ్జిమెంట్ కు లోబడి ఎస్సీ రిజర్వేషన్లు అమలు అవుతాయి. ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్ల పై అందరికీ అభిప్రాయాలను పరిగణలోకి తీసుకున్నాం. ఎస్సీ వర్గీకరణ పూర్తి అయ్యే వరకు నోటిఫికేషన్ ఇవ్వవద్దు అని అనాడు చెప్పాము. రేపు సబ్ కమిటీ ఉన్నతాధికారులతో నోటిఫికేషన్ ప్రక్రియపై భేటీ అవుతాయి. త్వరలోనే అన్ని నోటిఫికేషన్లు ఎస్సీ రిజర్వేషన్ల అమలుతో విడుదల అవుతాయి. 59 ఉప కులాలకు ఎస్సీ రిజర్వేషన్లు అమలు చేయడానికి వన్ మ్యాన్ జ్యుడిషియల్ కమిషన్ పని చేసింది. 50వేల వినతులను అక్తర్ కమిషన్ పరిశీలన చేసి ఎస్సీ రిజర్వేషన్లు మూడు కేటగిరీలుగా విభజన చేశారు. గ్రూప్ఏ-1, గ్రూప్బీ-9, గ్రూప్సీ-5 శాతంతో అసెంబ్లీలో చట్టం చేశాం. గవర్నర్ ఆమోదం తెలిపారు. మొత్తం ఇండియాలో సుప్రీంకోర్టు తీర్పు తర్వాత ఎస్సీ రిజర్వేషన్లను అమలు చేస్తున్న మొదటి రాష్ట్రం తెలంగాణ. ఇందుకు సంబంధించి జీవీ-33 విడుదల చేశాము. యాక్ట్ 15తో మూడు భాషల్లో విడుదల చేశాం. జీవీ-9ను విడుదల చేశాం. రాబోయే రోజుల్లో ఎస్సీ రిజర్వేషన్లు ఎంత పెరిగితే ఆ స్థాయిలో రిజర్వేషన్లు అమలు చేస్తామని వ్యాఖ్యలు చేశారు.

## అక్రమ వలసలపై దృష్టిపెట్టిన ట్రంప్ సర్కారు

అమెరికా: అమెరికా వరుడు లేదా వధువును చేసుకొని.. అక్కడికి వెళ్లాలని ఆశించేవారికి ఇకపై అగ్రరాజ్యంలో కష్టాలు మొదలుకానున్నాయి. ఆ దేశ పౌరుడు లేదా గ్రీన్‌కార్డ్‌దారుడిని ఈ మధ్యకాలంలో పెళ్లి చేసుకొన్నవారు అంత తేలిగ్గా తమ జీవిత భాగస్వామి దగ్గరకు వెళ్లలేని పరిస్థితి తలెత్తుతోంది. గతంలోలా తేలిగ్గా ఉండే ఇంటర్వ్యూలు, అనుమతుల సమయం ముగిసిపోయింది. అక్రమ వలసలపై దృష్టిపెట్టిన ట్రంప్ సర్కారు.. ప్రతి కేసును సునిశితంగా పరిశీలించాలని నిర్ణయించింది. దీనికితోడు వెయిటింగ్ పీరియడ్ ఉండనే ఉంది. అమెరికా పౌరుడి జీవిత భాగస్వామి భారత్‌లో ఉంటే.. స్థానిక కాన్సులేట్ అధికారుల ఇంటర్వ్యూను వారు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఇది కఠినంగానే ఉండనుంది. అదే ఇప్పటికే భాగస్వామి కూడా అమెరికా హెచ్-1బీ వర్క్ వీసాపై ఉంటే మాత్రం గ్రీన్‌కార్డుకు దరఖాస్తు చేసుకోవచ్చు. అప్పుడు అమెరికా సిటిజన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్ అధికారుల ఇంటర్వ్యూను ఎదుర్కోవాల్సి ఉంటుంది. అమెరికా పౌరులు తమ జీవిత భాగస్వాములకు స్పాన్సర్ చేసున్న వీసాను పొందాలంటే ఫామ్ ఐ-130 అనుమతి పొందడానికి 14 నెలల సమయం పట్టొచ్చు. ఆ తర్వాత 3.5 నెలలకు ఇంటర్వ్యూ పూర్తయ్యే అవకాశాలున్నాయి. ఈ మొత్తం ప్రక్రియంతా ముగియడానికి 17-20 నెలల సమయం తీసుకోవచ్చు. ఇక గ్రీన్‌కార్డ్‌దారులు తమ జీవిత భాగస్వాములకు స్పాన్సర్ చేసే వీసాకు సంబంధించి చాలా జాప్యం నెలకొంది. ఎఫ్2ఏ గ్రీన్‌కార్డ్ కేటగిరీలో భారీగా బ్యాక్‌లాగ్ ఉంది. ప్రస్తుతం 2022 జనవరి 1న దరఖాస్తు చేసుకొన్నవారికి ప్రాధాన్యం ఇస్తున్నారు. అంటే దాదాపు 3 ఏళ్ల నాటి అప్లికేషన్లను ముందు చూస్తారు. ప్రస్తుతం దరఖాస్తు చేసుకొంటే మరో 3 నుంచి 4 ఏళ్లు పట్టొచ్చు. ఈనేపథ్యంలో దరఖాస్తుదారులు వీలైనంత వేగంగా పేపర్ వర్క్‌ను పూర్తి చేసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. అదే సమయంలో ఇంటర్వ్యూలో కఠిన ప్రశ్నలకు సిద్ధపడాలని చెబుతున్నారు. ఇటీవల కాలంలో పెళ్లిళ్లకు సంబంధించి మరిన్ని ఆధారాలను అమెరికా అధికారులు కోరుతున్నట్లు ఇమిగ్రేషన్ అధికారి అశ్విన్‌శర్మ వెల్లడించారు.

### బీజేపీ, ఆరెస్సెస్‌లు అంబేద్కర్‌కు శతృవులు..

## గౌరవం మాటలకే : మల్లికార్జున్ ఖర్గే

ఢిల్లీ: మోదీ ప్రభుత్వంపైన, బీజేపీ-ఆరెస్సెస్‌పైన కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆరోపణలు చేశారు. అంబేద్కర్ పైన నరేంద్రమోదీ ప్రభుత్వానికి, బీజేపీకీ, ఆరెస్సెస్‌కు గౌరవం లేదని, అది కేవలం మాటలకే పరిమితమమని అన్నారు. బీజేపీ, ఆరెస్సెస్‌లు రాజ్యాంగ నిర్మాతకు శతృవులని వ్యాఖ్యానించారు. 'మోదీ సర్కారుకు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై గౌరవం మాటలకే పరిమితం. ఆయన ఆశయాలను నెరవేర్చే ఉద్దేశం ఈ ప్రభుత్వానికి లేదు. ఆయన వారసత్వంపై పెదవి విరుస్తున్నారు. 1952 ఎన్నికల్లో అంబేద్కర్ ఓటమికి ఎస్‌ఏ డాంగే, వీడీ సావర్కర్‌లు కారణం. ఈ విషయాన్ని అంబేద్కర్ ఓ లేఖలో పేర్కొన్నారు' అని ఖర్గే గుర్తుచేశారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా మీడియా సమావేశంలో పాల్గొన్న ఆయన ఎన్డీయే ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు రిజర్వేషన్లు అమలుచేయాలని ఖర్గే డిమాండ్ చేశారు. 'రాజ్యాంగం.. పౌరులకు అంబేద్కర్ ఇచ్చిన బహుమతి అని చెప్పారు. ఇది సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం పొందే హక్కును కల్పిస్తుందని తెలిపారు. ఏఐసీసీ సమావేశంలో సామాజిక న్యాయానికి సంబంధించిన అభిప్రాయాలను ముందుకు తీసుకెళ్తున్నామని అన్నారు.

# 'నాడు 74.. నేడు 150'..

న్యూఢిల్లీ: అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం హర్యానాలోని హిసార్‌లో పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. దీనిలో భాగంగా ఆయన హిసార్ నుంచి అయోధ్యకు మొదటి వాణిజ్య విమానానికి పచ్చజెండా చూపారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ 2014కు ముందు దేశంలో 74 ఎయిర్‌పోర్టులు మాత్రమే ఉండేవని, నేడు అవి 150కి చేరుకున్నాయని తెలిపారు. ప్రతీయేటా విమాన ప్రయాణికుల సంఖ్య అంతకంతకూ పెరుగుతున్నదన్నారు. దేశంలోని పలు విమానయాన సంస్థలు 2000 ఎయిర్‌క్రాఫ్ట్‌లకు ఆర్డర్ ఇచ్చాయని ప్రధాని పేర్కొన్నారు. నూతనంగా ప్రారంభిస్తున్న ప్రాజెక్టులు హర్యానా అభివృద్ధికి ఊతమిస్తాయని, ఉపాధి అవకాశాలను కల్పిస్తాయని ప్రధాని పేర్కొన్నారు. హిసార్ శ్రీ కృష్ణుని పవిత్ర భూమి అని, అయోధ్య శ్రీ రాముని నగరమని.. ఈ నూతన విమాన సర్వీసు రెండు పవిత్ర నగరాలను ఆధ్యాత్మికంగా, ఆర్థికంగా బలోపేతం చేస్తుందని ప్రధాని మోదీ అన్నారు. ప్రధాని మోదీ నూతనంగా ప్రారంభించిన విమాన సర్వీసు హర్యానా- ఉత్తరప్రదేశ్ లను అనుసంధానం చేస్తుంది. ఈ సర్వీసు వారానికి రెండు సార్లు నడుస్తుంది. ప్రధాని మోదీ హిసార్‌లోని మహారాజా అగ్రసేన్ విమానాశ్రయంలో 410 కోట్ల వ్యయంతో నిర్మించబోయే నూతన టెర్మినల్ భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ టెర్మినల్‌లో ఆధునిక ప్యాసింజర్ టెర్మినల్, కార్గో టెర్మినల్, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ) భవనం ఉంటాయి. హిసార్ విమానాశ్రయం నుంచి అయోధ్యతో పాటు, జమ్ము, అహ్మదాబాద్, జైపూర్, చండీగఢ్‌లకు వారానికి మూడు విమాన సర్వీసులు నడుస్తాయి. ప్రధాని మోదీ యమునానగర్‌లో 800 మెగావాట్ల సూపర్‌క్రిటికల్ థర్మల్ పవర్ యూనిట్‌కు కూడా శంకుస్థాపన చేశారు. ఇది రూ. 7,272 కోట్లతో 2028 నాటికి పూర్తవుతుందని అంచనా. ఈ ప్రాజెక్టు హర్యానాలో విద్యుత్ స్వయం సమృద్ధిని పెంచడంతో పాటు నిరంతర విద్యుత్ సరఫరాను అందించనుంది.

## రాజకీయ రంగ ప్రవేశానికి
## సిద్ధమవుతున్న ప్రియాంక గాంధీ భర్త

ఢిల్లీ: కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ భర్త, ప్రముఖ వ్యాపారవేత్త రాబర్ట్ వాద్రా రాజకీయ రంగ ప్రవేశానికి సిద్ధమవుతున్నారు. కాంగ్రెస్ పార్టీ కోరుకుంటే కుటుంబ సభ్యుల ఆశీస్సులతో రాజకీయాల్లోకి రావచ్చునని రాబర్ట్ వాద్రా అంటున్నారు. రాబర్ట్ వాద్రా ఈ ప్రకటనపై కాంగ్రెస్ పార్టీ నుంచి ఇంకా ఎలాంటి స్పందన లేదు. రాబర్ట్ వాద్రా తాజాగా ఏఎన్ఐ వార్తా సంస్థతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన రాజకీయాల్లోకి రావాలనుకుంటున్నట్లు ఆకాంక్షించారు. గాంధీ కుటుంబంతో తనకున్న అనుబంధం వల్లే తనకు రాజకీయాలతో సుదీర్ఘ అనుబంధం ఉందని రాబర్ట్ వాద్రా చెప్పారు. గత కొన్నేళ్లుగా చాలా రాజకీయ పార్టీలు తనను రాజకీయాల్లోకి లాగేందుకు ప్రయత్నించాయని రాబర్ట్ వాద్రా అన్నారు. ముఖ్యంగా ఎన్నికల సమయంలో ఆయన పేరు వాడుకలోకి వచ్చింది. అయినప్పటికీ ఆయన ఎప్పుడూ రాజకీయాలకు దూరంగా ఉన్నారు. నేను గాంధీ కుటుంబ సభ్యుడిని, రాజకీయాలతో నాకు అనుబంధం ఏర్పడటానికి ఇదే కారణమని రాబర్ట్ వాద్రా అన్నారు. గత కొన్నేళ్లుగా అనేక రాజకీయ పార్టీలు నా పేరు చెప్పి ఎన్నికల పందెం కాసేందుకు ప్రయత్నించాయి. ఎక్కడ ఎన్నికలు జరిగినా నా పేరు ఆటోమేటిక్‌గా ప్రత్యక్షమయ్యేది. రాజకీయాల్లో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే నా కుటుంబం, ముఖ్యంగా ప్రియాంక గాంధీ, రాహుల్ గాంధీల నుంచి రాజకీయ లక్షణాలను నేర్చుకున్నానని పేర్కొన్నారు. ప్రియాంక గాంధీ పేరు ప్రస్తావిస్తూ.. పార్లమెంటులో ప్రియాంకను చూడాలని నేను మొదట ఆమెకు చెప్పాను అని రాబర్ట్ వాద్రా అన్నారు. ఆమె అక్కడికి చేరుకుంది. ఆమె చాలా కష్టపడి పనిచేసేది.. ప్రియాంక నుంచే కాదు రాహుల్ నుంచి కూడా రాజకీయాల గురించి చాలా నేర్చుకున్నానన్నారు. రాజకీయాల్లో చేరే ప్రశ్నపై కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకుంటుందని రాబర్ట్ వాద్రా చెప్పారు. పార్లమెంట్‌లో ప్రతిపక్షాల గొంతుకను బలపరచాల్సిన అవసరం ఉందని నేను భావిస్తున్నాను. దేశాన్ని సెక్యులర్‌గా ఉంచడానికి పెద్ద యుద్ధం జరగాలి.. నేను దీనికి పూర్తిగా సిద్ధంగా ఉన్నాను. కుటుంబ సభ్యుల ఆశీస్సులతో రాజకీయాల్లోకి రావాలనుకుంటున్నానన్నారు. మెహుల్ చోక్సీ అరెస్ట్ గురించి రాబర్ట్ వాద్రా మాట్లాడుతూ.. ఇది దేశానికి పెద్ద విజయమని అన్నారు. అయితే, అరెస్టు చేయడం కంటే, స్కామ్ డబ్బును రికవరీ చేయడంపై దృష్టి పెట్టాలి. ఈ కుంభకోణం వల్ల నష్టపోయిన వారికి పరిహారం అందాలన్నారు

## బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రధాని యూనస్ కు హసీనా వార్నింగ్

బంగ్లాదేశ్: బంగ్లాదేశ్ స్వాతంత్ర్యం కోసం, స్వేచ్ఛ కోసం పోరాడుతూ ఎంతోమంది ప్రాణత్యాగం చేశారని ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా పేర్కొన్నారు. నాటి అమరుల త్యాగాలను నేటి తరానికి చాటిచెప్పేందుకు జిల్లా కేంద్రాల్లో తమ ప్రభుత్వం 'ముక్తి జోధా కాంప్లెక్స్'లను నిర్మించినట్లు తెలిపారు. అయితే, ఆ దేశ తాత్కాలిక ప్రధాని మహమ్మద్ యూనస్ మాత్రం అమరుల జ్ఞాపకాలను తుడిచివేస్తున్నారని మండిపడ్డారు. అల్లరి మూకలను రెచ్చగొట్టి ముక్తి జోధా కాంప్లెక్స్ లను నాశనం చేయిస్తున్నారని ఆరోపించారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆనవాళ్లు లేకుండా చేస్తున్నారని, చరిత్రను మార్చేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ఈ మేరకు ఆదివారం బంగ్లాదేశ్ ప్రజలను ఉద్దేశించి హసీనా ఓ వీడియోను విడుదల చేశారు. బంగ్లాదేశ్ లో చెలరేగిన అల్లర్ల కారణంగా హసీనా దేశం విడిచిపెట్టాల్సి వచ్చింది. భారత్ లో తాత్కాలికంగా ఆశ్రయం పొందుతున్న విషయం తెలిసిందే. హసీనా వెళ్లిపోయిన తర్వాత బంగ్లాదేశ్ లో నోబెల్ గ్రహీత డాక్టర్ మహమ్మద్ యూనస్ ఆ దేశ తాత్కాలిక ప్రధానిగా ప్రభుత్వం ఏర్పడింది. అయినప్పటికీ అల్లర్లు పూర్తిగా సద్దుమణగకపోవడం, హసీనాపై పలు నేరారోపణలు, అరెస్టు వారెంట్ లు జారీ కావడం వంటి సంఘటనలు చోటుచేసుకున్నాయి. బంగ్లాదేశ్ లో జరుగుతున్న పరిణామాలపై హసీనా ఎప్పటికప్పుడు స్పందిస్తూ దేశ ప్రజలను ఉద్దేశించి వీడియో సందేశాలు విడుదల చేస్తున్నారు. తాజాగా విడుదల చేసిన వీడియోలో యూనస్ పై ఆమె తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. అధికార దాహంతో యూనస్ చరిత్రను కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిప్పుతో చెలగాటమాడితే అది నిన్నే కాల్చేస్తుందని యూనస్ ను హెచ్చరించారు. త్వరలోనే తాను తిరిగి వస్తానని, అందుకోసమే తాను ఇంకా ప్రాణాలతో ఉన్నానని హసీనా చెప్పారు.

## అమెరికాకు చైనా షాక్ కీలక లోహాల ఎగుమతి నిలిపివేత

ఢిల్లీ: అమెరికా, చైనాల మధ్య వాణిజ్య పోరు మరింత తీవ్రరూపం దాల్చింది. ఈ క్రమంలో, కీలకమైన రేర్ ఎర్త్ ఎలిమెంట్స్, సంబంధిత లోహాలు, అయస్కాంతాల ఎగుమతిపై చైనా కఠిన ఆంక్షలు విధించింది. ఆయుధాలు, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్స్, ఏరోస్పేస్, సెమీకండక్టర్లు సహా అనేక కీలక రంగాలకు అత్యవసరమైన ఈ ముడిసరుకుల సరఫరాను నియంత్రించడం ద్వారా పాశ్చాత్య దేశాలను, ముఖ్యంగా అమెరికాను ఇరుకున పెట్టేందుకు బీజింగ్ ప్రయత్నిస్తోంది. ఎగుమతుల కోసం చైనా ప్రభుత్వం సరికొత్త నియంత్రణ వ్యవస్థను రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ విధానాలు ఖరారయ్యే వరకు, కార్ల నుంచి క్షిపణుల వరకు అనేక ఉత్పత్తుల తయారీకి అత్యవసరమైన అయస్కాంతాల రవాణాను పలు ఓడరేవుల్లో చైనా నిలిపివేసినట్లు 'ది న్యూయార్క్ టైమ్స్' నివేదిక వెల్లడించింది. ఈ కొత్త వ్యవస్థ అమల్లోకి వస్తే, అమెరికా సైనిక కాంట్రాక్టర్లతో సహా కొన్ని నిర్దిష్ట కంపెనీలకు ఈ కీలక పదార్థాల సరఫరా శాశ్వతంగా నిలిచిపోయే ప్రమాదం ఉందని నివేదిక హెచ్చరించింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చైనా ఉత్పత్తులపై సుంకాలు భారీగా పెంచిన నేపథ్యంలో ప్రతీకారంగా బీజింగ్ ఈ ఆంక్షలను విధించింది. ప్రపంచంలోని రేర్ ఎర్త్స్ ఉత్పత్తిలో దాదాపు 90 శాతం చైనాలోనే జరుగుతోంది. రక్షణ, ఎలక్ట్రిక్ వాహనాలు, ఇంధన, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలలో ఉపయోగించే సమేరియం, గాడోలినియం, డిస్ప్రోసియం వంటి ఏడు కీలకమైన మీడియం, హెవీ రేర్ ఎర్త్స్ లను ఎగుమతి నియంత్రణ జాబితాలో చేర్చారు. అమెరికాలో ఒకే ఒక్క రేర్ ఎర్త్స్ గని ఉండటంతో, సరఫరా కోసం ఆ దేశం చైనాపైనే అధికంగా ఆధారపడుతోంది. టెస్లా, ఆపిల్ వంటి దిగ్గజ కంపెనీలు చైనా రేర్ ఎర్త్స్‌పై ఆధారపడుతున్నాయి. ఎలక్ట్రిక్ కార్లు, డ్రోన్లు, రోబోట్లు, క్షిపణులు, స్మార్ట్‌ఫోన్లు, కృత్రిమ మేధ సర్వర్ల వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానానికి గుండెకాయ వంటి కీలక భాగాల తయారీలో ఈ రేర్ ఎర్త్ లోహాలు అత్యంత ఆవశ్యకం. చైనా తాజా చర్య ప్రపంచ సప్లై చైన్ పై తీవ్ర ప్రభావాన్ని చూపే అవకాశం ఉందని, వాణిజ్య ఉద్రిక్తతలను మరింత పెంచుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# దళిత జర్నలిస్టుకు ఆర్థిక సాయం



చొప్పదండి, ( జనం రిపోర్టర్ ) : మహనీయుడు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యొక్క134వ జయంతిని పురస్కరించుకొని చొప్పదండి మండలం కాట్నపల్లి గ్రామ నివాసి,అంబేద్కర్ వాది, దళిత జర్నలిస్ట్ బండారి శంకర్ అనారోగ్యంగా ఉన్నారని తెలుసుకొని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు కొండగట్టు ఉత్సవ కమిటీ చైర్మన్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి గారు 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు.కార్యక్రమంలో మాజీ ఎంపిటిసిలు గాజంగి రాములు, కట్టెకోల లక్ష్మణ్, బండారి ఆంజనేయులు, కల్లెం రాజు, పిట్టల లక్ష్మణ్, లింగంపల్లి రవికుమార్, కడారి లింగం, వెదిర అరవింద్, బండారి రాములు తదితరులు పాల్గొన్నారు.

# : ఘనంగా అంబేద్కర్ జయంతి

పుట్లూరు మండలంలో ( జనం రిపోర్టర్ ) : ఎంపీడీవో ఆఫీస్ ఆఫీస్ ఎదురు గా డి ఆర్ అంబేద్కర్ గారి 134వ, జయంతి ఎస్సీ ఎస్టీ ,బిసి, మైనార్టీ ప్రజా సంఘం ఐక్యవేదిక సోసైటీ ఆధ్వర్యంలో డియర్, అంబేద్కర్ చిత్రపటనికి పూల మాల వేసి స్వీట్ పంచుకొని ఘనంగా జరుపుకోవడం జరిగినది. ఈ సంఘం అధ్యక్ష సెక్రెటరీ, పెద్దయ్య, నాగేశ్వరావు మాట్లాడు తూ! డాక్టర్ అంబేద్కర్ విదేశీ చదువుల నుండి తిరిగి వచ్చిన యువ అంబేద్కర్ సామాజిక అసమానతలు నిండి ఉన్న భారతదేశాన్ని సంస్కరించడానికి తనదైన శైలిలో పోరాటం ప్రారంభించాడు.అంబేద్కర్ కొలంబియాలో ఉన్నప్పుడే కులం పునాదిగా గల భారతదేశ సామాజిక అసమానతలపై విమర్శ ఎక్కుపెట్టాడు.కుల వ్యవస్థను సైద్ధాంతికంగా, శాస్త్రీయంగా పరిశీలించడం ప్రారంభించాడు.ఈ క్రమంలో 1916లో " భారతదేశంలో కులాల పుట్టుక వాటి అభివృద్ధి అనే విశ్లేషణాత్మక పత్రాన్ని మానవశాస్త్ర సదస్సులో సమర్పించాడుఅంతర్జాతీయ సామాజిక శాస్త్రవేత్తల ప్రశంసలు అందుకున్నాడు.స్వాతంత్ర ఉద్యమ మరో కోణం మనకు చూపిస్తుంది.బ్రిటిష్ పాలన నుంచి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాల కోసం పోరాటం ఒకవైపు సాగుతుండగా, సాంఘిక దాస్య విముక్తి కోసం శతాబ్దాల నిరంతర పోరాటం మరోవైపు కొనసాగుతోంది.న్యాయం, సమానత్వం కోసం జరుగుతున్న సాంఘిక పోరాటాల నుంచి వచ్చిన సభ్యుల స్వేచ్ఛ భావాలతో, అనుభవాలతో, రాజ్యాంగ నిర్మాణ సభ ఎంతో సంపద్వంతమైంది.ఇంకా నిర్దిష్టంగా చెప్పాలంటే, రాజ్యాంగ రచనా సంఘం అధ్యక్షుడు డాక్టర్ అంబేద్కర్ గారి విశిష్టమైన ఆలోచనలు, ఉన్నతమైన విలువలు, పరిశోధనాత్మక శక్తి సంపన్నతలతో కూడిన అనేక పోరాటాలు, అనుభవాలను ఏక వ్యక్తిగా, సొంతంగా, రాజ్యాంగ నిర్మాణ సభలోకి వెంట తీసుకొచ్చారు."



అని ఉటంకించడం డాక్టర్ అంబేద్కర్ గారి ఉన్నతమైన వ్యక్తిత్వానికి మంచి ఉదాహరణగా చెప్పుకోవచ్చు.భారత రాజ్యాంగం రూపుదిద్దుకునే క్రమానికి కూడా డాక్టర్ అంబేద్కర్ పత్రికా రచన తోడ్పడింది అనడం అతిశయోక్తి కాదు. రాజ్యాంగ నిర్మాణ సభలో అంబేద్కర్ చేసిన ప్రకటనలు, ఉపన్యాసాలను గనుక పరిశీలిస్తే, తన రచనల నుండి ఆయన సేకరించుకున్న అనేక అంశాల ప్రస్తావన,ముఖ్యంగా హక్కుల, న్యాయ, రాజ్యాంగ పారిభాషిక పదాల స్వీకారం కూడా ఆయన మహోన్నత సామాజిక,రాజనీతి తత్వజ్ఞాన,పాత్రికేయ రచనా పరంపర నుండి స్వీకారం పొందినవే అనే అంశాల్ని మనం గమనించగలంభారత దేశ పునర్నిర్మాణానికి ఇప్పటి పాత్రికేయులు, మీడియా సంస్థలు, మానవ హక్కుల కార్యకర్తలు, ఉద్యమ సంస్థలు, ఆయా ప్రభుత్వాల మీడియా సంస్థలు,రచయితలు సైతం ఆధునిక భారత ప్రజాస్వామ్య వ్యవస్థల నిర్మాణ శిల్పి,నిబద్ధత కలిగిన పాత్రికేయుడు అయిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జర్నలిజం నుంచి స్ఫూర్తి పొందవలసిన అవసరం ఎంతైనా ఉంది.పాల్గొన్నవారు : గ్రామ ప్రెసిడెంట్, బాబు,కమిటీ సభ్యులు, పెద్దన్న, నాగేంద్ర, లక్ష్మీనారాయణ, బాలు, ఓబులేసు, సురేంద్ర, మహేష్, అది, సుబ్బు, దేవరాజు, రాజు, డ్రైవర్ ఓబులేసు తదితరులు.

# పొన్నూరులో ఘనంగాధ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



పొన్నూరు ఏప్రిల్ 14 జనం రిపోర్టర్: ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు పొన్నూరు పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్ వద్ద సోమవారం పొన్నూరుబినిడుబ్రోలు జై భీమ్ సమూహం ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ జిల్లా కన్వీనర్ అక్కిదాసు జాషువా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మాల మహాసభ నాయకులు, దళిత సంఘాలవారు, పొన్నూరు నియోజకవర్గ బిజెపి, టిడిపి, జనసేన కూటమి నాయకులు, పట్టణ ప్రముఖులు, నియోజకవర్గ వైసిపి నాయకులు, పట్టణ, రూరల్ పోలీస్ అధికారులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పాత పొన్నూరు జై భీమ్ సమూహం ఆధ్వర్యంలో పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.

# ఆధునిక యుగ కర్త అంబేద్కర్ "అందరివాడు"

## ఆధునిక వ్యవస్థకు అంబేద్కరి జాన్ని జోడించాలి నేటి తరం యువత ఆయనను మార్గదర్శకులుగా స్వీకరించాలి వడ్డేపల్లి మల్లేశం





కరీంనగర్ ( జనం రిపోర్టర్ ) : స్వతంత్రానంతరం చాలా కాలం వరకు అంబేద్కర్ ను సమాజం మరిచిపోయింది.సుమారు మూడు దశాబ్దాల నుండి మాత్రమే అంబేద్కర్ గురించిన స్పృహ సోయి అనేక రాజకీయ పార్టీలు,ఆలోచనాపరులకు ప్రారంభమైనదనేది నగ్న సత్యం.బుద్ధి జీవులు మేధావులకు కూడా ఆ మధ్యకాలంలో వచ్చిన కొంత గ్యాప్ అంబేద్కర్ జీవన సరళిని, సైతాంతిక పునాదిని అధ్యయనం చేసి అవగాహన చేసుకోవడానికి వీలు కాకపోవడంతో ఎంతో నష్టం జరిగింది. ఆధునిక సమాజ%శీ% ఆలస్యంగానైనా అంబేద్కర్ ను గుర్తించిన తర్వాత కూడా ఆయన దళితులకు చెందిన వాడు మాత్రమేనని , దళితుల అభ్యున్నతి కోసమే పనిచేసినవాడు కనుక అందరివాడు కాదు అనే ఒక దుర్మార్గమైన భావన సమాజంలో బలంగా నాటుకుపోయింది. గత రెండు దశాబ్దాలకు పైగా అంబేద్కర్ మీద జరిగిన చర్చలు, ప్రసంగాలు, విగ్రహాల స్థాపన సందర్భంగా సెమినార్లు, పత్రికల్లో అనేక కథనాలు, వ్యాసాలు, చర్చ గోష్టి ల కారణంగా కొంత సమాజంలో అంబేద్కర్ గురించిన చైతన్యం కార్యరూపం దాల్చిన మాట వాస్తవం . అయినప్పటికీ ఇంకను ఆయన చేసిన కృషి సమాజం మొత్తానికి సంబంధించినదని, కేవలం రాజ్యాంగ నిర్మాత మాత్రమే కాదుఅని, అణువణువునా ఆయన యొక్క కృషి పాత్ర భాగస్వామ్యము ఆలోచన ఉన్నది అనే అభిప్రాయాన్ని సమాజం దృష్టికి మనం తీసుకువెళ్లడానికి ఇన్ని దశాబ్దాలు పడుతున్నది అంటే ఈ దేశంలో కులం ఎంత బలవత్తరమైనదో దళిత జాతికి చెందినటువంటి అంబేద్కర్ను అందరివానిగా చర్చించటానికి ఎంత కష్టమో మనం అర్థం చేసుకోవచ్చు . ఈ క్రమంలోనే ఆయన ఇ జాన్ని, సిద్ధాంత ప్రాతిపదికను, భారతదేశ విభిన్న రంగాలకు సంబంధించిన తాత్వికతను అర్థం చేసుకోవడం ద్వారా ఆయనను అందరివానిగా చేసే బలమైన కృషి జరుగుతున్నది. మరింత జరగవలసిన అవసరం కూడా ఉన్నది. ??అంబేద్కర్ ఇజం అంటే భారతదేశ%శీ% గురించిన ఆయన ఆలోచనలే ఆయన ఆలోచనల పునాదిగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పడి భారత ఆర్థిక వ్యవస్థ బలంగా నాటుకు పోవడానికి కారణమైనది. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ఆయన ఆలోచనలు, ప్రయత్నాలు, అర్థశాస్త్ర అధ్యయనము ద్వారా పొందిన జ్ఞానము ఎంతో తో దృడింది. అది సర్వ మానవాళికి సంబంధించిన అంశం కాదా? ఎంఏ ఎకనామిక్స్ పూర్తి చేయడంతో పాటు లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ నుంచి పిహెచ్డిని పొందిన తర్వాత అర్థశాస్త్రంలో ఆయన ప్రతిభను నేటితరం మరింతగా అవగాహన చేసుకోవాల్సిన అవసరం ఏర్పడింది.1927 - 28 ప్రాంతంలోనే అంబేద్కర్ వ్యవసాయాన్ని ఒక పరిశ్రమగా గుర్తించాలని, పారిశ్రామికీకరణతో ఆర్థిక వ్యవస్థలో రావలసిన మార్పుల గురించి ప్రస్తావించిన విషయం చాలామందికి తెలియకపోవడం వలన ఆయన కేవలం రాజ్యాంగ నిర్మాతగా మాత్రమే పరిమితం కావడం ఆందోళన కలిగించే విషయం. దేశ ఆర్థిక, సామాజిక, రాజకీయ, ఆర్థిక, చారిత్రక, సాంస్కృతిక స్థితిగతుల పైన సమగ్ర అవగాహన కలిగి భవిష్యత్తును దర్శించిన దార్శనికునిగా తత్వవేత్తగా ఎదిగిన అంబేద్కర్ ను భారతదేశాన్ని ఆధునిక పరిజ్ఞానంతో , పారిశ్రామిక, వ్యవసాయ, నూతన నాగరికత గల దేశం గా చూడాలని ఆకాంక్షించిన వ్యక్తిగా మనము గుర్తించాలి. అంబేద్కర్ ఆలోచనలు , ఆశయాలు, ఆకాంక్షలు, తాత్వికతను నేటి తరానికి అందించే కృషి జరగాలి. అదే సందర్భంలో భారతదేశ పునర్నిర్మాణానికి యువత అంకితమై పని చేసే విధంగా కృషి చేయవలసిన అవసరం ఉన్నది. "అసమానతలు అంతరాలను నిర్మూలించి సమ సమాజాన్ని స్థాపించే దిశగా కృషి చేసే మార్పిజానికి- తోడుగా కుల వ్యవస్థతో అతలాకుతలమైన భారతదేశంలో నూతన సామాజిక రాజకీయ మానవీయ విలువలను అంబేద్కరిజం పేరుతో అన్వయించడం ద్వారా కుల నిర్మూలన అంతరాల నిర్మూలన సాధ్యమవుతుందని" నమ్మిన మేధావులు గత దశాబ్ద కాలంగా ఈ దేశంలో లాల్ నీల్ ఏకం కావాలని పిలుపునివ్వడం ఆ వైపుగా వామపక్షాలు అంబేద్కరి జాన్ని గౌరవించి ఆచరించే సంఘాలు కలిసి పని చేయడాన్ని మనం కొంతవరకు గమనించవచ్చు.

### ఎందుకు ఆయన భారత దేశ యుగకర్త..?

రాజకీయ పార్టీలు గత మూడున్నర దశాబ్దాలకు పైగా అంబేద్కర్ను ఆలోచించకుండా ప్రస్తావించకుండా పూల మాలలు వేయకుండా తమ ఉనికి లేదు అనే స్థితికి వచ్చినాయంటే భారతదేశ రాజకీయాలలో, సామాజిక జీవితంలో, స్వాతంత్రానంతర పరిస్థితులు, రాజ్యాంగ నిర్మాణము, మానవ హక్కుల కృషిలో అంబేద్కర్ పోషించిన గొప్ప పాత్రను గుర్తించడం వల్లనే సాధ్యమైనది. ఇప్పటికీ అంబేద్కర్ను అవమానించి నిరాకరించి ఆయన ఆలోచనలను అస్థిర పరచాలనే వ్యక్తులు రాజకీయ పార్టీలు లేకపోలేదు. కానీ కొంత ఆలస్యంగా నైనా ఆయన భారతదేశ సామాజిక రాజకీయ రంగానికి చేసిన కృషిని గుర్తిస్తున్న కారణంగా భారతదేశ యుగ కర్తగా ప్రపంచానికి విజ్ఞానాన్ని అందించిన విజ్ఞాన వేత్తగా గుర్తించబడిన విషయం తెలుసు.అందుకు ప్రతిగా ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14వ తేదీని అంతర్జాతీయ విజ్ఞాన దినోత్సవం గా జరుపుకోవడం అంటే నిజంగా మనలను మనం గౌరవించుకోవడమే....అంబేద్కర్ ను ప్రపంచం కూడా గుర్తించి గౌరవించడమే అవుతుంది. విభిన్న భౌగోళిక జాతులు, మతాలు, భాషలు కులాలు, ప్రాంతాలు , ఇతర అంశాలతో కూడుకున్న భారతదేశం సమాఖ్య రాజ్యాంగా లౌకికత్వాన్ని అమలు చేసే దేశంగా వి లసిల్లాలని అంబేద్కర్ ఆశించి ఆ మేరకు రాజ్యాంగంలో అనేక ఏర్పాట్లు చేసినాడు. అవినీతి, వ్యక్తి ఆరాధన, నిర్లక్ష్యానికి తావు లేకుండా కృషి చేసినప్పటికీ రాజకీయ పార్టీల నిర్లక్ష్యం అధికార దాహం వలన పేద వర్గాలు , ఆదివాసీలు, అట్టడుగు వర్గాలు, దళిత జాతుల హక్కులు అణచివేయబడుతూనే వున్నాయి. ఆ వర్గాలు నిర్బంధానికి గురవుతున్న విషయం కూడా మనకు తెలిసిందే . ఇక్కడే పాలకులు రాజకీయ పరిస్థితులను అణచివేయబడిన వర్గాల అభివృద్ధిని జోడించి సమున్నతమైన నిర్ణయం తీసుకోవడం ద్వారా అంబేద్కర్ ఆలోచనకు న్యాయం చేయవలసిన అవసరం ఎంతో ఉన్నది.ఇక ఆయన ఎందుకు అందరివాడు అని చెప్పడానికి వేల అంశాలు ఉన్నప్పటికీ కావాలని కుట్ర జర్గుతూనే వున్నది. ప్రపంచవ్యాప్తంగా కొలంబియా, హార్వర్డ్, ఆక్స్ఫర్డ్ వంటి ప్రాధాన్యత కలిగిన విశ్వవిద్యాలయాలలో అంబేద్కర్ మీద జరిగిన పరిశోధన భారతదేశంలో జరగలేదంటే అతిశయోక్తి కాదు . ఇప్పటికీ అందరి వాడిగా గుర్తించకపోవడం వెనుక ఉన్న అంశం ఏమిటో అర్థం కావడం లేదు . అయితే ఇటీవల కాలంలో దేశంలోని ఇతర దేశాలలోని విశ్వవిద్యాలయాలలో అంబేద్కర్ పరిశోధనా కేంద్రాలు తగినన్ని నిధులు ఇచ్చి ప్రోత్సహించడంతోపాటు నిర్వహించడం ద్వారా ఆయన రచనలలోని ఆర్థిక సామాజిక మూలాలు వెలుగు చూ స్తున్నట్లు మనం గ్రహించవచ్చు . వివిధ సందర్భములలో ఆయన నడిపిన పత్రికలు, నిర్మించిన సంస్థలు, రాజకీయ పార్టీలు, వెలుగు చూసిన ప్రణాళికలు వంటి అంశాల పైన ఆధునిక యువత దృష్టి సారించడం ద్వారా అదే స్థాయిలో ప్రభుత్వం పరిశీలనకు అవకాశాలు కల్పించడం ద్వారా అంబేద్కర్ యొక్క ఆలోచన ధోరణిని నేటి తరాలతో పాటు రేపటి తరానికి కూడా అందించడానికి కృషి చేయవలసిన అవసరం ఉంది . "ముఖ్యంగా దేశంలోని భూమిని, పరిశ్రమలను పెట్టుబడిదారీ వర్గం చేతిలో ఉంచకూడదని జాతీయం చేయాలని ఆయన సూచించడంతోపాటు దళిత బహుజన మైనారిటీలు రాజకీయ అధికార సాధన దిశగా కృషి చేయాలని కూడా అందుకు తమ ఓటు హక్కును ఆయుధంగా ఉపయోగించుకోవాలని చేసిన సూచన ఇటీవల ఎన్నికల సందర్భంలో విస్తృతంగా ప్రచారం అవుతున్న విషయాన్ని కాదనలేము". అంబేద్కర్ జీవించి మరణించిన తర్వాత ఆయన ఆలోచనల ద్వారా ప్రభావితమైనటువంటి పరిపాలన, రాజకీయ ఆర్థిక సామాజిక వ్యవస్థల స్వరూపాన్ని మనం దగ్గరగా అధ్యయనం చేసినట్లయితే ఆయనకు ముందున్న భారతదేశం కంటే తర్వాత భారతదేశ పాలనలో మెరుగైన పరిస్థితులను, నూతన విలువలను, ఆలోచనలను చూడవచ్చు. అదంతా ఆయన తర్వాత తరం పరిశీలించి పరిశోధించి సమాజానికి ఆ కృషిని అందించడం వల్లనే సాధ్యమైనది.ఆకృషిని యువత కూడా కొనసాగించాలి. అందుకే ఆయన భారత దేశపు యుగకర్త.... భవిష్యత్తును ముందుగానే ఊహించి దర్శించినటువంటి దార్శనికుడు.

# వంగా రోహిత్ రెడ్డి గారి జన్మదినాన్ని పురస్కరించుకుని హోప్ ఫౌండేషన్ దివ్యాంగ్ రక్ష ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



పొదిలి ( జనం రిపోర్టర్ ) : హైదరాబాద్ హోప్ ఫౌండేషన్ సభ్యులు శ్రీ వంగా రోహిత్ రెడ్డి గారి పుట్టిన రోజు సందర్భంగా, వారి సేవాభావానికి కృతజ్ఞతగా, హోప్ ఫౌండేషన్ తరఫున మరియు దివ్యాంగ్ రక్ష ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈరోజు పొదిలి కాలేజీ రోడ్డులోని ఓ ప్రాంతంలో భక్తి భావంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ ప్రత్యేక సందర్భంలో వంగా రోహిత్ రెడ్డి గారి పేరును పురస్కరించుకుని ఈ సేవా కార్యక్రమం చేయడం ద్వారా, వారికి సంఘం తరఫున అభినందనలు తెలియజేయడమే కాకుండా, సమాజానికి ఒక మంచి సందేశాన్ని ఇచ్చే విధంగా ఈ కార్యాచరణ నిలిచింది. ఈ అన్నదాన కార్యక్రమంలో పలువురు వాలంటీర్లు, కాలేజీ విద్యార్థులు, స్థానిక ప్రజలు పాల్గొని సేవా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఇలాంటి ద్వారా మానవత్వం పెంపొందించి, సేవా స్ఫూర్తిని పెంచే దిశగా హోప్ ఫౌండేషన్ మరియు దివ్యాంగ్ రక్ష ఫౌండేషన్ కృషి అభినందనీయము.

# బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



మడకశిర పట్టణ ( జనం రిపోర్టర్ ) : ం పెనుగొండ రోడ్డులోని సుకన్య ఆసుపత్రి ఆవరణంలో శు క్రవారం బిజెపి ఆధ్వర్యంలో భారత ముద్దుబిడ్డ రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇన్చార్జ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రపంచంలో ఏ దేశంలో లేని సవిధాన భారత రాజ్యాంగం ఒక్క భారత దేశంలో మాత్రమే ఉందని అలాంటి భారతదేశంలో మనందరం జన్మించడం అదృష్టమన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మెలవాయి నాగరాజు మండల ప్రధాన కార్యదర్శి సుబ్బరాయుడు సీనియర్ నాయకులు కె ఆర్ వి గుప్తా టీచర్ సెల్ జిల్లా కో కన్వీనర్ లక్ష్మీనారాయణ మండల ఉపాధ్యక్షులు భానుదాస్ మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు మఠం లక్ష్మీనారాయణ,కిసాన్ మోర్చా కార్యదర్శి చిదానంద నాయుడు, నాగభూషణ్ రెడ్డి, శివరాం రెడ్డి,తిప్పన్నా నారాయణ, నరసింహప్ప,దొడ్డయ్య. పెన్నప్ప. కవితమ్మ రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ మాస్టర్ టీం ఛాంపియన్ షిప్ కైవసం

## జిల్లా జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి.



ఎటపాక ( జనం రిపోర్టర్ ) : ఖమ్మం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రెండు జిల్లాల స్థాయి బెంచ్ ప్రెస్ టీం ఛాంపియన్షిప్ పోటీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాస్టర్స్ టీం ఛాంపియన్షిప్ ను కైవసం చేసుకున్నట్లు పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జిల్లా జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి మాస్టర్ విభాగంలో గుగులోతు శోభన్ నాయక్ , కు మాస్టర్ 1 విభాగంలో 105 కేజీల కేటగిరిలో రజిత పతకం, దుర్గేశ్వరరావు కు మాస్టర్ 4 విభాగంలో,74 కేటగిరిలో బంగారు పతకం, డివి శంకర్రావు కు మాస్టర్ 4 విభాగంలో 83 కేజీ కేటగిరీలో బంగారు పతకం భవానీ ప్రసాద్ కు మాస్టర్ 2 విభాగంలో 93 కేజీ కేటగిరీలో బంగారు పతకం, కరుణాకర్ కు మాస్టర్ 2 విభాగంలో 93 కేజీ కేటగిరిలో రజిత పతకం, రంగారావు కు మాస్టర్ 2 విభాగంలో 105 క్యాటగిరిలో బంగారు పతకం, సాధించగా, సీనియర్ కేటగిరీలో రాజేష్ 74 క్యాటగిరిలో బంగారు పతకం , జూనియర్ విభాగంలో 66 కేజీల కేటగిరీలో మోడెం వంశీకి బంగారు పతకం, పర్సిక పాండురాజుకు, 53 కేటగిరిలో బంగారు పతకం సాధించడం జరిగిందని తెలిపారు.

# "పిడుగు పడి పశువులు మృతి" సందర్శించిన సిపిఎం బృందం.



ఎటపాక, ( జనం రిపోర్టర్ ) : అల్లూరి సీతారామరాజు జిల్లా, ఎటపాక మండలంలో 13వ తేదీ రాత్రి కురిసిన అకాల వర్షానికి పిడుగు పడి రాయనపేట పంచాయతీ పరిధిలోని మేడిగట్టు గ్రామంలో 15 పశువులు చనిపోయాయి.



గ్రామస్తులను, చనిపోయిన పశు వులను సిపిఎం పార్టీ బృందం సందర్శించి, పశువుల డాక్టర్లను తీసుకెళ్లి పంచనామా చేయించడం జరిగింది. వారికి న్యాయం చేయడం కోసం, అధికారులతో మాట్లాడుతామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఐ.వి., మండల కార్యదర్శి కాక అర్జున్, మండల కమిటీ సభ్యులు జి.హుస్సేన్ పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి ఉత్సవ వేడుకలు





పెదకాకాని ( జనం రిపోర్టర్ ) : పెదకాకాని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో.అసమనతలు లేని స్వేచ్ఛ భారతం కోసం అహర్నిశలు కృషి చేసిన మహోన్నత వ్యక్తి, భారత రాజ్యాంగ నిర్మాత లిడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ చిరస్మరనీయుని స్మృతికి ఘనంగా నివాళులు అర్పించారు.పొన్నూరు నియోజకవర్గ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నాయకులు ఉమ్మడి గుంటూరు జిల్లా అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కేతినేని అగస్టీన్, మహిళా సమైక్య గుంటూరు జిల్లా నాయకురాలు రెంటాల కుమారి మాట్లాడుతూ కుమారులతోపాటు కుమార్తెలకు కూడా వారసత్వ ఆస్తిలో సమాన వాటా ఉంటుంది అని సుమారు 100 సంవత్సరాల క్రితమే వాదించిన గొప్ప వ్యక్తి డాక్టర్ అంబేద్కర్ అన్నారు.అదేవిధంగా ఇంటర్నెట్, స్మార్ట్ ఫోన్స్ ఉన్న ఈ రోజుల్లోనే ఒక్క డిగ్రీ సాధించడమే కష్టంగా ఉందని . కానీ దాదాపు 90 సంవత్సరాల క్రితమే 64 సబ్జెక్టుల్లో మాస్టర్స్ డిగ్రీ చేసిన మేధావి డాక్టర్ అంబేద్కర్ అని ఆయన గొప్పతనాన్ని కొనియాడారు. ప్రపంచ మేధావి అని, అలాంటివారు మన దేశంలో పుట్టడం మన దేశానికి గర్వకారణం.కనుక ప్రపంచ మేధావి అడుగుజాడల్లో యువత నడిచి ఆచరించి వారి ఆశయ సాధనకు పాటుపడలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామిశెట్టి శ్రీనివాసరావు, స్వామి, సుబ్బారావు, రవి తదితరులు పాల్గొన్నారు.

## రైతు కష్టం వృథా కాదు... చిన్నవడ్డీ శ్రీకాంత్ రెడ్డి కూతురు కాలేజీ ఫస్ట్!




నార్పల మండలానికి ( జనం రిపోర్టర్ ) : గర్వకారణంగా మారింది రైతు సంఘం అధ్యక్షుడు చిన్నవడ్డీ శ్రీకాంత్ రెడ్డి.గత 12 సంవత్సరాలుగా రైతుల సమస్యలపై పోరాడుతూ,ఆత్మీయంగా అండగా నిలిచిన శ్రీకాంత్ రెడ్డి ,ని అందరూ ఆదర్శంగా చూస్తున్నారు.!ఆయన కూతురు సివి,మహీరెడ్డి వివేకానంద జూనియర్ కాలేజీలో ఇంటర్ చదువుతూ అద్భుత ప్రతిభను చాటింది.! ఆమె 984 మార్కులు సాధించి కాలేజీలో మొదటి స్థానం దక్కించుకోవడం విశేషం."రైతు కష్టం వృథా కాదు.నా కూతురు సాధించిన విజయంతో మన కష్టానికి ఫలితం కనిపించింది," అంటూ శ్రీకాంత్ రెడ్డి సగర్వంగా వెల్లడించారు.ఈ సందర్భంగా కాలేజీ ప్రిన్సిపాల్ బ్రహ్మానంద రెడ్డి ఆమెను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి



నార్పల ( జనం రిపోర్టర్ ) : మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయం నందు బాబా సాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి శుభ సందర్భంగా ఆయన విగ్రహానికి సీపీఐ నాయకులు పూలమాలలు వేసి భారత రాజ్యాంగానికి ఆయన చేసిన కృషిని కొనియాడారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వలన భారతదేశంలోని అన్ని వర్గాల వారికి ఆర్థిక, సామాజిక న్యాయం, రాజకీయ రంగాలలో సమన్యాయం ఉండాలని ఆకాంక్షించారని, భావితరాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని అందరికీ ఆత్మబంధువుగాను, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అయిన నవభారత నిర్మాత, త్యాగశీలి, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరికీ ఆదర్శప్రాయుడని సిపిఐ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సాకే గంగాధర, సహాయ కార్యదర్శి చాపల రామంజి, పార్టీ సీనియర్ నాయకులు నాగరాజు, సుధాకర్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పెద్ద పెద్దయ్య, నారాయణప్ప, శివశంకర, రామంజి, పెద్దన్న, పెయింటర్ పెద్దన్న, తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి.





పొన్నూరు ఏప్రిల్ 14. జనం రిపోర్టర్:పొన్నూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం పొన్నూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ ఆదేశాల మేరకు భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న ,బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి వారికి ఘనంగా నివాళులర్పించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఈ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు డాక్టర్ నల్లమోతు రూత్ రాణి , పొన్నూరు మండల అధ్యక్షురాలు భవనం పద్మలీల , జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆకుల వెంకటేశ్వరరావు , జిల్లా అధికార ప్రతినిధి యందేటి వెంకటసుబ్బయ్య , 23 వ వార్డు ఇంచార్జ్ సంజీవ్ , మాజీ కౌన్సిలర్ షర్మిల , ఎక్స్ ఏఎంసీ డైరెక్టర్ మురళీకృష్ణ , మంద్రు అనిత , సుష్యోబితా గారు, అడ్వకేట్ రాజారావు , ఆలూరు శేషు , నాగరాజు , వేముల మూర్తి రాజు , దేవరకొండ గోపి , సాయి , పళ్ళికల శ్యామ్ , అడ్వకేట్ సునీల్ తదితర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కు నివాళులర్పించిన జనసేన నాయకులు.







పొన్నూరు ఏప్రిల్ 14. జనం రిపోర్టర్:గుంటూరు జిల్లా,పొన్నూరు జనసేన పార్టీ కార్యాలయంలో సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా అంబేద్కర్ పొన్నూరు జనసేన పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం పొన్నూరు అంబేద్కర్ సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి నివాళులర్పించారు.జై భీమ్ సమూహం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జనసేన నాయకులు మాట్లాడుతూ కొందరు అవగాహన లేని కొన్ని కుల సంఘ,రాజకీయ నాయకులు అంబేద్కర్ ని ఒక కులానికి, ఒక మతానికి, ఒక వర్గానికి మాత్రమే సంబంధించిన వ్యక్తిగా ప్రతిపాదించి మాట్లాడటం సరి కాదని భారతదేశంలో జన్మించిన ప్రతి పౌరుడికి అంబేద్కర్ ఒక దేవుడు లాంటివాడని ఈరోజు మనం ఇంత స్వేచ్ఛ స్వతంత్రంగా జీవిస్తున్నాం అంటే అది అంబేద్కర్ దయ అని అన్నారు. కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యవర్గ సభ్యులు తాళ్లూరి అప్పారావు, దేశంశెట్టి సూర్య, జిల్లా రాధా,రంగ మిత్ర మండలి అధ్యక్షులు యన్నం నాయుడు, పొన్నూరు టౌన్ నాయకులు సింగంశెట్టి శంకర్, ఆదెళ్ల వాసంతి, ఆకుల గోపి, సొంగ సత్యనారాయణ, కూచిపూడి ఎలీషా పాల్గొన్నారు..

## రాజ్యాంగ నిర్మాణ ప్రదాత సమాజంలో సమానత్వం కల్పించిన గొప్ప నాయకుడు అంబేద్కర్

### అట్టడుగు వర్గాల ప్రజలకు ఓటు హక్కుకల్పించిన గొప్ప నాయకుడు అంబేద్కర్



బాపట్ల జిల్లా: ( జనం రిపోర్టర్ ) : డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ప్రభుత్వం సోమవారం ఘనంగా నిర్వహించింది. స్థానిక గడియార స్తంభం సమీపంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహానికి బాపట్ల పార్లమెంట్ సభ్యులు, పానెల్ స్పీకర్, హోం వ్యవహారాల స్టాండింగ్ కమిటీ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్, జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ, జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, బుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, జిల్లా అధికారులు, పలువురు ఎస్సీ సంఘాల నాయకులు పుష్ప మాలలతో ఘనంగా నివాళులర్పించారు. జై భీమ్,... జై అంబేద్కర్... అంటూ పెద్ద పెట్టున ప్రజలు నినదించారు. జయంతి కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ జీవిత ఘట్టాలపై ఫోటోల ప్రదర్శనను అతిథులు తిలకించారు. ఎస్సీ సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన శీతల పానీయాల స్టాల్స్ ను పార్లమెంట్ సభ్యులు, జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు కలిసి ప్రారంభించారు. ఏర్పాటుచేసిన అంబేద్కర్ చిత్రపటానికి అతిథులు పుష్పమాలలతో ఘనంగా నివాళులర్పించారు. అట్టడుగు వర్గాల ప్రజలకు ఓటు హక్కు ద్వారా సమాజంలో సమానత్వం కల్పించిన గొప్ప నాయకుడు అంబేద్కర్ అని పార్లమెంట్ సభ్యులు చెప్పారు. ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా స్వాతంత్ర ఫలాలతో పాటు, చట్టాల ద్వారా సమాన హక్కులు కల్పించాలని వివరించారు.ఇతర దేశాల్లోనూ అంబేద్కర్ జయంతిని గొప్పగా జరుపుకోవడం భారతదేశానికి ఎంతో గర్వకారణమని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. సమాజంలో ఉన్న అసమానతలను తొలగించడానికి అంబేద్కర్ చేసిన కృషి, త్యాగం, నేటి సమాజానికి ఆదర్శనీయమన్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.అణగారిన వర్గాల కొరకు ఆయన చేసిన పోరాటాలు, ఉద్యమాలు, సిద్ధాంతాలు అనుసరణీయమని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. రాజ్యాంగ నిర్మాణ ప్రదాత, నేటి యువతకు స్ఫూర్తిగా నిలిచారన్నారు. సమాజ మార్గ నిర్దేశకుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. మంచి నాయకుడిగా చరిత్రలో చెరగని ముద్ర వేసుకున్నారని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, జిల్లా అధికారులు, ఎస్సీ సంఘాల నాయకులు జి.చార్వాక, కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ అడుగుజాడల్లో నడుచుకోవాలి అంబేద్కర్ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



కరీంనగర, ( జనం రిపోర్టర్ ) : అంటరానితనం, సామాజిక వివక్షకు గురవుతున్న వర్గాలకు సమానవాటా కోసం, సామాజిక న్యాయం కోసం, తన జీవితకాలం పోరాడిన దార్శనికుడు డా. బాబా సాహెబ్ అంబేద్కర్ అని ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడుచుకోవాలని కాంగ్రెస్ నాయకులు ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి కొనియాడారు.భారత రత్న, రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం కొత్తపల్లి లో ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు..ఈ సందర్భంగా దేశానికి వారందించిన కృషిని స్మరించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ స్వపరిపాలన ఆదర్శంగా నిలవాలనే లక్ష్యంగా డా. బాబా సాహెబ్ అంబేద్కర్ దేశ రాజ్యాంగాన్ని తీర్చిదిద్దారని పేర్కొన్నారు.ముందుచూపుతో బాబా సాహెబ్ అంబేద్కర్, రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు సాధ్యమైందని పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమంలోజయంతి ఉత్సవ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రోళ్ల మల్లేశం, మాజీ మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు మాజీ ఎంపీపీ వాసాల రమేష్ , కాంగ్రెస్ నాయకులు పొన్నం సత్యం గౌడ్ , బిఆర్ఎస్ నాయకులు జమీలుద్దీన్ , మాజీ కౌన్సిలర్లు, అంబేద్కర్ సంఘ నాయకులు గోనె రవి, చంద్రపల్కల అజయ్ వేముల చంద్రశేఖర్ స్వర్గం నరసయ్య గడ్డం శ్రీనివాస్ ఎర్రం కనకా రెడ్డి చిలుక హనుమంత రెడ్డి జేరిపోతుల వాసు మరియు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## గ్రామం జయగిరిలో చలివేంద్రం ఏర్పాటు



హసన్ పర్తి మండల ( జనం రిపోర్టర్ ) : పరిధిలోని గ్రామం జయగిరిలో గ్రామపంచాయతీ వద్ద జన వికాస మరియు దాతల సహకారంతో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ స్పెషల్ ఆఫీసర్ సిహెచ్ వెంకటేశ్వర్లు హాజరై ఆయన మాట్లాడుతూ జన వికాస సంస్థ నుండి వేసవికాలంలో పదిమందికి మంచినీళ్లు అందించాలని ఉద్దేశంతో దాతగా ముందుకు వచ్చిన బింగి రాధిక తన భర్త కీర్తిశేషులు బింగి నాగరాజు పేరు మీనా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం చాలా బాగుందన్నారు గ్రామంలో ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో జరగాలని ప్రతి ఒక్కరు దాత గుణాన్ని కలిగి ఉండాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రవి గౌడ్, మాజీ సర్పంచ్ అశోక్, మాజీ ఎంపిటిసి పరమేశ్వరి అశోక్, మాజీ వార్డ్ మెంబర్ వెంకటేష్, మార్కెట్ డైరెక్టర్ పల్లె దయాకర్, రామంచ ప్రభాకర్, పోగుల రాజ్ కుమార్, ఆర్ దయాకర్, కారోబార్ శ్రీధర్, ఆర్ సాంబయ్య, గ్రామ సిబ్బంది ఎన్ అనిల్, ఆర్ సింటు, పంపు ఆపరేటర్ మధు, రాజయ్య, ఐలమ్మ, సరోజన, బాలవికాస కోఆర్డినేటర్ అలువాల శోభ, పుల్ల పద్మ, మహేశ్వరి, దాత కుటుంబ సభ్యులు బింగి శ్రీనివాస్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



నిజాంపట్నం ( జనం రిపోర్టర్ ) : జనం రిపోర్టర్:ఎలి డాక్టర్ బి.ఆర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని సోమవారం మండల కేంద్రమైన నిజాంపట్నం జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య ఆధ్వర్యంలో ఆయన నివాసంలో జయంతి వేడుకలు బీసీ నాయకులతో ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14న ఎంపీ లోని మోవ్లో జన్మించారు విదేశాల్లో ఎకనామిక్స్ లో డాక్టరేట్ పొందిన తొలి ఇండియన్ స్వతంత్రం తర్వాత మన దేశానికి తొలి న్యాయ శాఖ మంత్రి రాజ్యాంగ పరిషత్ ముసాయిదా కమిటీకి అధ్యక్షుడిగా సేవలు 64 సబ్జెక్టుల్లో మాస్టర్, ఆ తర్వాత అత్యంత విద్యావంతులు అనగారిన వర్గాలకు విద్యా, అంటరాని వారికి సమాన హక్కుల కోసం పోరాటాలు 1956 6 నా ఢిల్లీలో కన్నుమూశారు.ప్రపంచ మేధావి అయిన డాక్టర్ అంబేద్కర్ జయంతి జరుపుకోవాలని మన అందరి బాధ్యత అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా బీసీ సంక్షేమ సంఘం యువజన అధ్యక్షుడు పచ్చపట్ల గంగరాజు, టిడిపి నాయకులు పందరబోయిన శ్రీనివాసరావు, నిజాంపట్నం మండల బీసీ సంక్షేమ సంఘం యువజన అధ్యక్షుడు గాలి రాజు, సాగునీటి సంఘ అధ్యక్షులు నక్కల పోతురాజు, నర్రా సునీల్, బడుగు నాగరాజు, కన్నీటి శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుక



ఏలేశ్వరం, ఏప్రిల్ 14, జనం రిపోర్టర్, కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గ ఏలేశ్వరం రూరల్ మండలం యర్రవరం గ్రామంలో మహానుభావుడు అంబేద్కర్ 134వ జయంతి. సందర్భంగా ఈ యొక్క కార్యక్రమానికి ప్రోగ్రాం ఇన్చార్జి మరియు ఏలేశ్వరం మండల ఉపాధ్యక్షుడు గొడుగు నల్లబ్బాయి సారధ్యంలో కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులు ఉమ్మిడి.వెంకట్రావు యర్రవరం దళితవాడలో భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారతరత్న డాక్టర్ భీమ్ రామ్ జి అంబేద్కర్ కి పూలమాలలు వేసి స్వీట్లు పంచి వారి యొక్క జయంతి కార్యక్రమాన్ని ఒక పండగ వాతావరణం గా చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో జై భీమ్ సభ్యులు బండారు సూర్యనారాయణ బిరుసు.నాగేశ్వరరావు ఎర్రమిల్లి గంగారావు మరియు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రాజ్యాంగ నిర్మాతకి పాలాభిషేకాలు కోసిరెడ్డి గణేష్ ఆధ్వర్యంలో డా. బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



ఏలేశ్వరం, ( జనం రిపోర్టర్ ) : కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజవర్గం..సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా ఆర్గనైజింగ్ కార్యదర్శి కోసిరెడ్డి గణేష్, ఆధ్వర్యంలో 134వ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏలేశ్వరం నగర పంచాయతీ వినోద్ మిశ్రా నగర్ నందు పార్టీ కార్యకర్తలతో ముందుగాఅంబేద్కర్ విగ్రహానికి పాలభిషేకం చేపట్టారు. అనంతరం సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా పార్టీ శ్రేణులతో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేశారు.జోహార్ అంబేద్కర్ అంటూ నినాదాలుచేపట్టారు .ఈ సందర్భంగా కోసిరెడ్డి గణేష్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకి అంబేద్కర్ చేసిన సేవలు గురించి కొనియాడారు.-దళిత ఆదివాసి ప్రజల రాజ్యాంగ హక్కులను బహిరంగంగా ఉల్లంఘిస్తూ అనేక చట్టాలను మోదీ ప్రభుత్వం తీసుకువచ్చేందుకు విఫల యత్నంచేస్తుంది అని అన్నారు, రిజర్వేషన్లు నిలిపివేయాలని



వివిధ మార్గాలలో అర్హులకు రిజర్వేషన్లు అందకుండా చేస్తుందని, గోరక్షణ పేరుతో హత్యలు, దళిత ఆదివాసి ప్రజల ఆచార సాంప్రదాయాలపై దాడులు చేస్తున్నారని అన్నారు.నూతన ప్రజాస్వామిక రాజ్యాధికారాన్ని నిర్మించడం కోసం అంబేద్కర్ను తన చట్టంలో బంధించేందుకు, హిందుత్వ సంస్థలు చేస్తున్న యత్నాలను వ్యతిరేకించాలనికోరారు.కుల నిర్మూలనకే పరిమితం కాకుండా పెట్టుబడిదారీ భూస్వామ్య సామ్రాజ్యవాద వ్యతిరేక వర్గ పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి కోసిరెడ్డి గణేశ్వరరావు, దళిత నాయకురాలుగండేటి నాగమణి. గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు రెడ్డి ఆనందపాల్,కందుల క్రాంతికుమార్.గుమ్మడి పాదాలమ్మ. కోనాపు సాయి పందిరి ధర్మరాజు తదితరులుపాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబా సాహెబ్ బి ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుక



ప్రతిపాడు, ( జనం రిపోర్టర్ ) : ప్రత్తిపాడు నియోజకవర్గం శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా ఆదేశాల మేరకు ఈరోజు భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబా సాహెబ్ బి ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా ప్రత్తిపాడు గ్రామంలో అంబేద్కర్ కళా మందిర్, జై భీమ్ యూత్, అంబేద్కర్ పార్క్ ఏరియా ఉషోదయ యూత్ మరియు ఎమ్మి పేట యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన కాకినాడ పార్లమెంటరీ కమిటీ ఉపాధ్యక్షులు కొమ్ముల కన్నబాబు, ప్రత్తిపాడు నియోజకవర్గ సిబిఎన్ ఆర్మీ కో ఆర్డినేటర్ యాళ్ళ జగదీష్. అనంతరం కేక్ కట్ చేసి, ఆయన చేసిన సేవలు సమాజంలో చిరస్థాయిగా నిలిచిపోయాయని అన్నారు. అంబేద్కర్ అందరికీ ఆదర్శప్రాయుడని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ



నిజాంపట్నం ( జనం రిపోర్టర్ ) : దేశంలో అన్ని కులాల వారు ఉద్యోగాలు పొందుతున్నారంటే అది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లేనని మాల మహాసభ జాతీయ అధ్యక్షుడు మల్లెల వెంకట్రావు తెలియజేశారు. ఆదివారం మండలంలోని అమ్ముదాల పల్లి పంచాయతీ కొమరవోలు ఎస్సీ ఎస్టీ గ్రామంలో నూతనంగా నిర్మించిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ గ్రామంలో 30 గృహాలు ఉన్న దళిత గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసుకొనటం ఆనందమయం అన్నారు. దళిత బిడ్డలకు ఆస్తులు కూడా పెట్టకపోయినా మీ బిడ్డను కష్టపడి సద్వించండి అంబేద్కర్ మనకిచ్చిన రిజర్వేషన్ హక్కుల ద్వారా ఉద్యోగాలు పొందుతారని ఆయన చెప్పారు. మరో ముఖ్య అతిథి జడ్పిటిసి సభ్యులు నర్రాసుబ్బయ్య మాట్లాడుతూ అంబేద్కర్ అంటే మహానుభావుడు ఆయన దళిత కులాన్నికే కాక అన్ని కులాలకు సమాన హక్కులు కల్పించిన మహానుభావుడని ఆయన ఆశయాలను మనమందరం తూచా తప్పకుండా పాటించాలన్నారు. ఈ కొమరవోలు దళిత గ్రామానికి సిసి రోడ్లు మరియు మౌలిక వసతులు కల్పనలో జిల్లా పరిషత్ నిధులు రూ16 లక్షలు మంజూరయ్యాయని త్వరలోనే పనులుప్రారంభించనున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా జాతీయ నాయకుడు మల్లెల వెంకట్రావు, జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య లను గ్రామస్తులు పూలదండలు దుశ్శాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ ధోవ రమేష్ రాంజీ, ఎద్దు రత్న రాజు, జై భీమ్ పార్టీ జిల్లా అధ్యక్షులు బర్రె కోటయ్య, కోటి, బీసీ సంక్షేమ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి జయంతి
# ఘనంగా నిర్వహించిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి

భారతీయులు గర్వించే విధంగా భారత రాజ్యాంగాన్ని రచించిన మహనీయుడు
నేటి తరం యువత అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకుని దేశ ప్రగతికి పాటుపడాలి
బడుగు బలహీన వర్గాల హక్కుల పరిరక్షణకు పోలీస్ శాఖ ఎల్లవేళలా కృషి చేస్తుందిజిల్లా ఎస్పీ తుషార్ డూడి



జనం రిపోర్టర్ - బాపట్ల జిల్లా:-నేటి తరం యువత నవభారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బాబాసాహెబ్ అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని దేశ ప్రగతికి పాటుపడాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో అంబేద్కర్ 135వ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ భారతరత్న డా. బాబాసాహెబ్ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14వ తేదీన మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని పేద కుటుంబంలో జన్మించి కష్టపడి చదివి ఉన్నతస్థాయికి చేరుకున్నారన్నారు. గొప్ప మేధావి, సంఘసంస్కర్త, ఆర్థిక శాస్త్రవేత్త, రాజనీతిజ్ఞుడని కొనియాడారు. ఆయన అణగారిన బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎంతగానో కృషి చేశారన్నారు. దళితులు, గిరిజనులు, బహుజనుల హక్కుల కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి అని తెలిపారు. స్వాతంత్ర్య పోరాట సమయంలో ఉద్యమంలో భాగమై, స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం భారత రాజ్యాంగ తయారీ ముసాయిదా కమిటీకి అధ్యక్షత వహించి దేశ ప్రజలు స్వేచ్ఛగా, పరస్పర గౌరవంతో కలిసిమెలసి జీవించాలనే దృఢ సంకల్పంతో భారతీయులు గర్వించే విధంగా భారత రాజ్యాంగాన్ని రచించారన్నారు. బడుగు బలహీన వర్గాల రక్షణ కోసం రాజ్యాంగంలో అనేక ప్రతిపాదనలు తీసుకువచ్చారని తెలిపారు. ఆయన స్ఫూర్తిని త్యాగనిరతిని, నేటి తరం యువత ఆదర్శంగా తీసుకుని దేశ ప్రగతికి పాటుపడాలని సూచించారన్నారు. బడుగు బలహీన వర్గాల హక్కుల పరిరక్షణకు పోలీస్ శాఖ ఎల్లవేళలా కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఆర్ఐ మౌలుద్దీన్, సీసీ హరికృష్ణ ఇతర పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# రాజ్యాంగ నిర్మాత
# బిఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి




రేపల్లె, ( జనం రిపోర్టర్ ) : రాజ్యాంగ నిర్మాత, మొదటి న్యాయాశాఖ మంత్రి, భారతరత్న డా. %దీ=% అంబేద్కర్ జయంతి సందర్భంగా రేపల్లె జనసేనపార్టీ కార్యాలయం లో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు రాసంశెట్టి మహేష్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం కల్పించారన్నారు ప్రతి ఒక్కరూ చదువుకుంటూనే దేశం అభివృద్ధి చెందుతుందని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సిద్ధాంతాన్ని ప్రజలు ఆచరించాలని పిలుపునిచ్చారుఉదయం 10 గంటలకు జనసేనపార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో.., ఈపూరి సురేష్ , దేవరపల్లి గురు బ్రహ్మ , కందుల నాంచారయ్య , కొక్కిలిగడ్డ వంశీకృష్ణ మరియు రేపల్లె బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గరికపాటి గిరిధర్ , 8వ వార్డు అధ్యక్షులు మలిశెట్టి సాయి , 10 వ వార్డు అధ్యక్షులు వడ్డి వెంకటేశ్వరరావు , అల్లంశెట్టి గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనం నుంచి
# నగదు దొంగలించిన దొంగ అరెస్ట్



నార్పల ( జనం రిపోర్టర్ ) : మండల కేంద్రంలోని స్థానిక సంత మార్కెట్లో ద్విచక్ర వాహనం లోని సైడ్ బ్యాగ్ లో ఉన్న 3 లక్షల నగదును దొంగలించిన విషయం తెలిసిందే. నగదు దొంగలించిన దొంగ ఎరుకల బండి చిన్న ను నార్పల క్రాస్ లోని హెచ్ పీ పెట్రోల్ బంకు వద్ద పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశంలో సిఐ కౌలుట్లయ్య, ఎస్ఐ సాగర్ దొంగతనానికి సంబంధించిన వివరాలు వెల్లడించారు. వెంకటాంపల్లి గ్రామానికి చెందిన కొరకూటి శ్రీనివాసులు, అతని భార్య 2024 అక్టోబర్ 5వతేదిన నార్పల స్టేట్ బ్యాంకు నుండి మూడు లక్షల నగదు డ్రా చేసుకొని ద్విచక్ర వాహనం సైడ్ బ్యాగులో డబ్బు పెట్టి, సంతమార్కెట్ లోని దస్తగిరి బట్టల దుకాణంలో బట్టలు కొనడానికి వెళ్లే క్రమంలో ద్విచక్ర వాహనంను దుకాణం ముందర పెట్టి బట్టలు కొనడానికి వెళ్లారని, సైడ్ బ్యాగ్ లో ఉన్న మూడు లక్షల రూపాయల నగదును దొంగలు చోరీ చేశారని తెలిపారు. దొంగ వారు డబ్బులు బ్యాంకు నుంచి డ్రా చేసుకొని సైడ్ బ్యాగ్ లో పెట్టడం గమనించి, వారిని అనుసరిస్తూ వచ్చారని తెలిపారు. సీసీ కెమెరాలు ఆధారంగా అన్ని కోణాలలో పోలీసులు అప్పటినుంచి విచారణ చేస్తున్నారన్నారు. సోమవారం ఉదయం 11 గంటలకు రాబాడిన విశ్వసనీయ సమాచారం మేరకు నార్పల హెచ్ పీ పెట్రోల్ బంకు వద్ద ఉన్న దొంగను అదుపులోకి తీసుకున్నట్లు




సీఐ కౌలుట్లయ్య, ఎస్సై సాగర్ తెలిపారు. చోరీని చేదించిన సీఐ కౌలుట్లయ్య, ఎస్సై సాగర్ పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ జగదీష్ రూరల్ డిఎస్పి వెంకటేశులు ప్రత్యేకంగా అభినందించారన్నారు. యువత పెడదారి పట్టొద్దు సిఐ కౌలుట్లయ్య, ఎస్ఐ సాగర్ ఇటీవల కాలంలో దొంగతనాలు అధికమయ్యాయి అని యువత సులువైన పద్ధతిలో డబ్బు సంపాదించాలన్న దురాశతో చోరీలకు పాల్పడుతున్నారని, ప్రజలు కూడా ప్రతి ఒక్కరు వారి వారి డబ్బులు, వస్తువుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా వస్తువులు కొనడానికి దుకాణాల వద్దకు వెళ్లిన నిర్లక్ష్యంగా ఉండకుండా అప్రమత్తంగా ఉండాలని, అదేవిధంగా వ్యాపార సంస్థల నిర్వాహకులు అందరూ కూడా దుకాణాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఈ పాత్రికేయ సమావేశంలో పోలీసులు చలపతి, కుమార్, భార్గవ రాముడు, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి





అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత సంఘాలు వివిధ రాజకీయ పార్టీల నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ బిజెపి బీఆర్ఎస్ సిపిఎం సిపిఐ దళిత హక్కుల పోరాట సమితి ఉపాధ్యాయ సంఘాలు మాల మహానాడు ఎమ్మార్పీఎస్ కెవిపిఎస్ దళిత సేనా యువజన సంఘం ప్రజా సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సమాజంలో అసమాన తలపై పోరాడిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ మాల మాదిగల కేకాకుండా ప్రతి కులానికి రాజ్యాంగంలో హక్కులు కల్పించిన వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రజాసంఘాలు దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# రాయికోడ్ లో ఘనంగా అంబేద్కర్ జయంతి



అమరచింత /నర్వ వనపర్తి జిల్లా ప్రతినిధి/ ఏప్రిల్ 14 ( జనం రిపోర్టర్ ) : భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ అందరివాడని,కొందరివాడు కాదని ఉపాధ్యాయులు యం. మల్లేష్ అన్నారు.అంబేద్కర్ ఒక కులానికో, ఒక వర్గానికో పరిమితమైన వ్యక్తి కాదన్నారు.విశ్వమేధావిగా పేరు గాంచిన అంబేద్కర్ గొప్ప దార్శనికుడు అని కొనియాడారు.నర్వ మండల పరిధిలోని రాయికోడ్ గ్రామంలోని అంబేద్కర్ కూడలి వద్ద అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలోఅంబేద్కర్ సంఘం గ్రామ అధ్యక్షుడు యం శంకర్,కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు,ఉపాధ్యాయులు,యువకులు, మహిళలు పాల్గొని గ్రామంలోని బస్టాండ్ ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు శంకర్ మాట్లాడుతూ రాజ్యాంగ సృష్టికర్త,బాబాసాహెబ్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు.ప్రతి ఒక్కరు అంబేద్కర్ ఆశయ సాధనకు కృషిచేయాలన్నారు.అనంతరం అంబేద్కర్ చిత్రపటాలను ఊరేగిస్తూ గ్రామంలో భీమ్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.చిన్నారులు తమ సాంస్కృతిక కార్యక్రమాలతో అందరినీ అలరించారు.మహనీయుల ఆశయాలను స్మరిస్తూ సాగే పాటలకు వారు చేసిన అభినయం చూపరులను కట్టి పడేసింది. అద్భుతమైన ప్రదర్శనలు ఇచ్చిన చిన్నారులను నిర్వాహకులు, గ్రామస్తులు అభినందించారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మల్లన్ కోటి శంకర్, గ్రామ పెద్దలు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కేవన్ స్వామి, ఖాజా మైనుద్దీన్,మాజీ ఎంపిపి జయ రాములు,నారా వెంకటేష్,అబ్దుల్ ఘని, ఖాజా మియా, తాయప్ప గౌడ్,మన్సూర్ పాషా,హొటల్ ఖాజా, జి అంజి, ఉప్పరి వెంకటయ్య, పుల్లరి రవికుమార్, భీమేష్,గ్రామ ఉపాధ్యాయులు మల్లేష్,రఘువర్మ గౌడ్,అంబేద్కర్ సంఘం సభ్యులు మ్యాతరి గోపాల్,కందుకూరి శ్రీనివాసులు,ఏసేపు,పంచాయతీ సెక్రెటరీ యువకులు నర్సన్ గౌడ్, నరసింహ,కురుమూర్తి,కావలి అంజి రమేష్, పరమలేష్,నౌసు నరసింహ మరియు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్
# ఆసియా సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి




రేపల్లె , ( జనం రిపోర్టర్ ) : భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతిని వైఎస్ఆర్సిపి రేపల్లె నియోజకవర్గం ఇన్చార్జి డాక్టర్ ఈ ఊరు గణేష్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. సోమవారం పట్టణంలోని వివిధ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం తాలూకా కార్యాలయానికి ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిన్నతనంలో ఎన్నో అవమానాలకు అంటరానితనానికి గురైనప్పటికీ మొక్కవోని ధైర్యంతో అనేక డిగ్రీలు సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించారనడంలో అతిశయోక్తి లేదు అన్నారు 150 దేశాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలు ఉన్నాయంటే ఆయన గొప్పతనం ప్రపంచంలోని అన్ని మేధావి వర్గాలు కొనియాడుతున్నారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత భారతదేశానికి రాజ్యాంగం అవసరమైనప్పుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కమిటీ మెంబర్లతో కలిసి అనేక దేశాలలోని రాజ్యాంగాలను చదివి అన్ని రాజ్యాంగాల కన్నా భారత రాజ్యాంగం నిన్నగా ఉండాలని తలంపుతో రాసిన రాజ్యాంగంలో భారతదేశంలోని అన్ని వర్గాల ప్రజలకు అన్ని మతాలకు సమన్యాయం చేస్తూ రాజ్యాంగం రచించడం జరిగిందని వారి రాజ్యాంగమే ప్రస్తుతం మన భారతదేశంలో నడపబడుతుందని తెలియజేశారు విద్య ద్వారానే దేశం అభివృద్ధి చెందుతుందని చెప్పిన మహానుభావుడు బీ ఆర్ అంబేద్కర్ అన్నారు భారత రాజ్యాంగంలో కల్పించిన రిజర్వేషన్ల ద్వారా అనేకమంది ఉన్నత చదువులు చదువుకొని అభివృద్ధి చెందారన్నారు రాజ్యాంగం కల్పించిన హక్కుల ద్వారానే ఎందరో నాయకులుగా ఎదుగుతున్నారు అని తెలియజేశారు వైఎస్ఆర్సిపి క్రిస్టియన్ మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిషప్ డాక్టర్ ఇమ్మానియేల్ రెబ్బ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే ప్రజలకు హక్కులు కల్పించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు కరేటి శేషగిరిరావు చిత్రాల ఓబేదు చెమట బాలాజీ చదలవాడ శ్రీనివాసరావు కృష్ణారెడ్డి నీలా నాంచర్య దళిత సంఘాల నాయకులు దారం సాంబశివరావు సందోలు దేవదాసు

# అసమానతలపై పోరాడిన
# మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్



ఆత్మకూర్/ వనపర్తి జిల్లా ప్రతినిది ( జనం రిపోర్టర్ ) : డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఆత్మకూరు పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ యువజన నూతన అధ్యక్షుడు గాలి పంపు శ్రీనివాసులు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి గాలి పంపు శీను పూలమాలను వేసి ఘన నివాళు లర్పించారు. కార్యక్రమానికి ఎం.వి.రామన్ టెక్నో ప్లే స్కూల్ అధినేత డాక్టర్ శ్రీధర్ గౌడ్ ఆత్మకూరు మాజీ మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవి కుమార్ యాదవ్ మాజీ ఎంపీపీ బంగారు శ్రీనివాసులు కాంగ్రెస్ నాయకులు ఆర్ పరమేశు నల్గొండ శ్రీనివాసులు రహమతుల్లా తులసిరాజు పుల్లరి గణేషు మొగిలి గంగాధర్ గౌడ్ అక్షర స్కూల్ దామోదర్ అశోక్ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు వీరేశలింగం కోటేష్ శ్రీనివాసులు దళిత సంఘాల నాయకులు ఏకే కురుమూర్తి పాపారాయుడు లింగన్న సారు బాలమణి డ్రైవర్ భగవంతు లక్ష్మన్న మాసన్న జానకి రాములు దండు శీను శోభన్ బాబు చందు పట్నం కురుమూర్తి డాక్టర్ కృష్ణ కర్రె శీను సిద్దు రాంబాబు బోరెల్లి రాము దండు రవి పండ్ల బుచ్చి బొల్లి భవంతు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

నిజాం పట్నం ( జనం రిపోర్టర్ ) : అంబేద్కర్ అంటేనే బడుగు బలహీనవర్గాల ఆశజ్యోతి పేదల పాలిట పెన్నిధి ఓ జ్ఞాననిధి. జ్ఞానం ఎప్పుడూ సంచలన మార్పుకు నాంది కాగలదు. అని సిహెచ్ మునిలాల్ సోమవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఘన నివాళు లర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ జ్ఞానం ఎంత పొందితే మన మనస్సు అంత శుద్ధి అవుతుంది. జ్ఞానం ఎంతటి సమస్యకైనా పరిష్కారం. జ్ఞాన చైతన్యం పొందడం మనలో నిగూఢమైన ఈర్ష్య , అసూయ , వైరాగ్యం ,నిర్లిప్తత , నిరాశను పోగొట్టి ఆత్మస్థైర్యాన్ని , సమయస్ఫూర్తిని , నాయకత్వ లక్షణాలను పెంపొందింపచేస్తుంటుంది. పొందిన జ్ఞానాన్ని నిరంతరం బావిభారత పౌరులైన విద్యార్థుల్లో చొప్పిస్తూ సాగుదాం. సమూలమార్పుకు అదే సమున్నతమైన మార్గంబి. కార్యక్రమలో సి హెచ్ మాణిలాల్ నిజాంపట్నం పి ఎస్ ఏ ఎస్ఐ వడ్డే ప్రసాద్ కట్టుపల్లి శ్యామ్ పాల్ మిరియాల రవి కట్టుపల్లి శ్రీను మిరియాల సురేష్ కాగిత వసమాతిరావు యూత్ కుర్రాళ్ళు సంగస్థులు సంఘపెద్దలు తదితరులు పాల్గొన్నారు నిజాంపట్నం మిర్యాలపాలెం

# సింగరేణి ఆర్జి-1కార్యాలయ ప్రాంగణంలో
# సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించిన
## డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ. జయంతి వేడుకలు...
# -ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజ్ ఠాకూర్-



రామగుండం(జనం రిపోర్టర్) :రామగుండం:ఏప్రిల్ 14.సింగరేణి ఆర్జి-1కార్యాలయ ప్రాంగణంలో సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ. జయంతి వేడుకలు, రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్ రాజ్ ఠాకూర్ సింగరేణి జిఎం ఆఫీస్ ప్రాంగణంలో సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ. జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సింగరేణి ఉద్యోగులు, ప్రాంతీయ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని డాక్టర్ అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా ఎం.ఎస్ రాజ్ ఠాకూర్



మాట్లాడుతూ...డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ మన భారత రాజ్యాంగ నిర్మాతలు మాత్రమే కాకుండా, సామాజిక సమానత్వం, దళిత హక్కుల పరిరక్షణ కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు. ఆయన ఆశయాల బాటలో ప్రతి ఒక్కరు నడవాలి, ఈ సమాజాన్ని అన్ని వర్గాల అభివృద్ధికి తోడ్పడేలా మార్పులు తీసుకురావాలి అని అన్నారు.అలాగే ఆర్జి -1 సింగరేణి జి ఎం , ఇతర ప్రముఖ అధికారులు, స్థానిక నాయకులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.అంతకు ముందు డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పుష్పార్చన చేసి, మౌనంగా నివాళులు అర్పించారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ
# బహిరంగ సభను జయప్రదం చేయండి



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిది(జనం రిపోర్టర్) :భారత రాష్ట్ర సమితి రజతూ సభ బహిరంగ సభను జయప్రదం చేయాలని అమరచింత బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అక్కడ నరసింహులు గౌడ్ అన్నారు. సోమవారం రజతోత్సవ సభకు సంబంధించిన గోడపత్రికలను సోమవారం స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు రాజేందర్ సింగ్ నాగభూషణం గౌడ్ మాట్లాడుతూ ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పని చేసి బహిరంగ సభను విజయవంతం చేయడంలో కీలకపాత్ర వహించాలని పిలుపునిచ్చారు. అమరచింత మండలంలోని కార్యకర్తలు భారీగా తరలి వెళ్లాలని కోరారు. బీఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తలపెట్టిన ఈ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముదిరాజు రమేష్ ఎస్సే రాజు నరేష్ రెడ్డి ఏపీ రాజేందర్ జింక రవి చిన్న బాలరాజు తోకలి రమేష్ నాయుడు షంషీర్ సలాం తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి
# వేడుకల్లో పాల్గొన్న జనసైనికులు




అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్) :భారత రాజ్యాంగ నిర్మాత డా, బి. ఆర్. అంబేద్కర్ గారి 134 వ జయంతి వేడుకలను సోమవారం అమరచింత పట్టణంలో జనసేన పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో డా, బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచంలోనే రెండవ మేధావిగా పేరుగాంచిన వ్యక్తిగా చరిత్ర లో నిలిచిపోయారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పి. శ్రీకాంత్, కె. ఆనంద్, పి.గోపి, వీ. భార్గవ్, ఎం. డి.నవీద్, .నరేష్, ఇర్ఫాన్, వెంకటేష్, అఖిల్, పవన్, పాల్గొన్నారు.

## శ్రీ వంగా రోహిత్ రెడ్డి గారి జన్మదినాన్ని పురస్కరించుకుని హెూప్ ఫౌండేషన్ అమ్మ దీవెన ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం




పొదిలి(జనం రిపోర్టర్) :హైదరాబాద్‌కు చెందిన హెూప్ ఫౌండేషన్ సభ్యులు, శ్రీ వంగా రోహిత్ రెడ్డి గారి పుట్టిన రోజు సందర్భంగా, వారి సేవాభావాన్ని గౌరవిస్తూ హెూప్ ఫౌండేషన్ మరియు పొదిలిలోని అమ్మ దీవెన ఫౌండేషన్ సంయుక్తంగా ఈరోజు పొదిలి పరిసర ప్రాంతాలలో తిరుగుతున్న నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.వంగా రోహిత్ రెడ్డి గారి జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ సేవా కార్యక్రమం, వారి స్ఫూర్తిదాయకమైన సేవా మార్గానికి సంఘం తరపున అభినందనలతో పాటు సమాజానికి మంచి సందేశాన్ని అందించేలా నిలిచింది.ఈ కార్యక్రమంలో పలువురు వాలంటీర్లు, విద్యార్థులు మరియు స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొని, అన్నదానాన్ని విజయవంతంగా నిర్వహించారు. పలు వయస్సులవారికి ఆహారం అందజేస్తూ మానవత్వానికి ఒక వెలుగు చుక్కగా నిలిచింది.ఇలాంటి కార్యక్రమాలు మానవీయతను పెంపొందించి, సేవా భావనను విస్తరించేలా చేస్తున్న హెూప్ ఫౌండేషన్ మరియు అమ్మ దీవెన ఫౌండేషన్ యొక్క కృషి అభినందనీయమైంది.

## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ. జయంతిని పురస్కరించుకొని తెలుగుదేశం కార్యాలయం లో ఘనంగా నివాళులు...



రామగుండం:(జనం రిపోర్టర్) :రామగుండం:ఏప్రిల్ 14. నవభారత నిర్మాణ ప్రదాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ. జయంతిని పురస్కరించుకొని,సోమవారం తెలుగుదేశం నాయకులు టీడీపి కార్యాలయం లో అంబేద్కర్కి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. తర్వాత మున్సిపల్ ఆఫీస్ దగ్గర్లో ఉన్న బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేయడం జరిగింది. అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు హాజరు కావడం జరిగింది. శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ అదనపు కలెక్టర్ అరుణశ్రీ వివిధ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది.



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశానికి రాజ్యాంగాన్ని రచించి బడుగు బలహీన వర్గాల కోసం అనేక రిజర్వేషన్లు తీసుకొచ్చి, అభివృద్ధిలోకి రావడానికి దోహదపడడం జరిగింది. అంబేద్కర్ ఓటు హక్కు కల్పించి ఓటు ద్వారానే ప్రజా పాలనను ఏర్పరచుకునే విధంగా ఆడవారికి, మగవాళ్లకు చదువు రాని వాళ్లకు, చదువుకున్న వాళ్లకు 18 సంవత్సరాలు నిండిన ప్రతి భారతదేశ పౌరులకు ఓటు హక్కును కల్పించడం జరిగింది.అలాగే జ్యోతిబా పూలే ను ఆదర్శంగా తీసుకొని సమాజంలో అసమానతలు తొలగించాలని, అనేక ప్రయత్నాలు చేయడం జరిగింది. తను చదువుకునే సందర్భంలో అనేకసార్లు అసమానతలకు కూడా ఎదుర్కొని అవమానానికి గురి అవ్వడం జరిగింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తను బుద్ధిష్టుగా మారి నవ సమాజం కోసం పాటుపడడం జరిగింది. భారత దేశ అభివృద్ధికి ప్రజలకు స్వేచ్ఛగా ఉండడానికి అనేక రకాలుగా ప్రయత్నం చేసి ప్రపంచవ్యాప్తంగా పేరుగాంచిన వ్యక్తి ప్రపంచ మేధావి భారతదేశం ముద్దుబిడ్డ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి నివాళులర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలోబీ నిమ్మకాయల ఏడుకొండలు తెలుగుదేశం పార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శి, ముదిగంటి దామోదర్ రెడ్డి, పెద్దపల్లి పార్లమెంటరీ టి.ఎన్.టి.యు.సి అధ్యక్షులు, సల్ల రవీందర్, రాష్ట్ర నాయకులు, పెగడపెల్లి రాజనర్సు, ఆఫీస్ ఇంచార్జి కోశాధికారి, కొండి శ్రీను, బీసీ సెల్ అధ్యక్షులు, నారెడ్డి స్వరాజ్యం, తెలుగు మహిళ రాష్ట్ర నాయకురాలు, కూసి నర్మదా, తెలుగు మహిళ రాష్ట్ర నాయకురాలు మాటేటి లక్ష్మి, మహిళ అధ్యక్షురాలు బెక్కం వీరేందర్, టి ఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర నాయకులు కామెరా రాజబాబు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కంది చెందు నాయకులు, రాజలింగ్ తెలుగుదేశం పార్టీ నాయకులు, నర్సయ్య తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంటరానితనం, అస్పృశ్యత నిర్మూలనకు, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన ధీశాలి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.

### : ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.



,ఎన్టీఆర్ జిల్లా, నందిగామ, ఏప్రిల్ 14 :(జనం రిపోర్టర్) : సోమవారం నాడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా నందిగామ పట్టణం కాకాని నగర్ ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయం నందు మరియు నందిగామ పట్టణం 9వ వార్డు ముక్కపాటి కాలనీ నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎస్సీ సెల్ నేతలు మరియు కూటమి నేతలతో కలిసి పూలమాలవేసి నివాళులు అర్పించిన ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ.పౌరుని నైతికాభివృద్ధే



నిజమైన దేశాభివృద్ధి అని చాటిన మహామేధావి, బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్. భారతదేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రపంచవ్యాప్తం చేసిన మహెూన్నత కీర్తిశిఖరం, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ని తెలియజేస్తూ ఈనాడు మనము ఇటువంటి ఉన్నత స్థానంలో ఉండటానికి కారణం ఆ మహనీయుడేనని అంతటి మహెూన్నత వ్యక్తికి ఘన నివాళులు అర్పించారు.

## వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



జనం రిపోర్టర్,ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ,ఏప్రిల్ 14 : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సమాన విలువలు ఉండాలనే ఆకాంక్షతో సమానత్వపు హక్కు సాధనకు అంబేద్కర్ చేసిన కృషి మానవజాతి మనుగడ ఉన్నంతవరకు మరువలేదని తెలిపారు. పౌరుని నైతికాభివృద్ధే నిజమైన దేశ అభివృద్ధి అని చాటిచెప్పిన మహెూన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని... ఆయన స్ఫూర్తితోనే ముఖ్యమంత్రిగా వైయస్ జగన్ మోహన్ రెడ్డి తన ఐదేళ్ల పదవీకాలంలో బడుగు, బలహీనవర్గాల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. బాబా సాహెబ్ ఆలోచనలతో, రాజ్యాంగ విలువలకు అనుగుణంగా పాలన చేసిన ముఖ్యమంత్రి నవయుగ అంబేద్కర్ వైయస్ జగన్ అని కొనియాడారు. జీసస్ క్రిస్ట్ జన్మదినం తర్వాత ప్రపంచ దేశాలు మొత్తం జన్మదిన (జయంతి) వేడుకలు నిర్వహించే గొప్ప మహెూన్నత వ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని విద్యార్థులుగా మనం అందరూ చదవాలి. డా,, బి ఆర్ అంబేద్కర్ ను మనం స్మరించుకోవాలి, గౌరవించాలి జిల్లా అధ్యక్షుడు ఈరేష్



పరిగి (జనం రిపోర్టర్) :భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న అవార్డు గ్రహీత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 134వ జయంతి సందర్భంగా పరిగి లోని హాస్టల్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి చిత్రపటానికి జిల్లా అధ్యక్షుడు ఈరేష్ ఘన నివాళులర్పించడం జరిగింది.అనంతరం జిల్లా అధ్యక్షుడు ఈరేష్ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు 1891 సంవత్సరంలో ఏప్రిల్ 14వ తేదీన మధ్యప్రదేశ్ లో రంజీ మలోజి సక్పాల్,భిమాబాయ్ సక్పాల్ దంపతులకు జన్మించారు రెండు సంవత్సరాల 11 నెల 18 రోజులపాటు భారత రాజ్యాంగాన్ని రచించడం జరిగింది నేటికి కూడా ఈ రాజ్యాంగాన్ని అనుసరిస్తూ ప్రతి ఒక్కరూ జీవిస్తున్నారు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు కోరుకున్న దేశ స్థాపనకు ఆయన ఆశయ సాధనకు రాబోయే రోజుల్లో విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో కృషి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు అక్రమ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## బొగ్గు గనుల రంగంలో న్యాయమైన మార్పు అంశం పై కోల్‌కతా లో జరిగిన అంతర్జాతీయ సమావేశంలో పాల్గొన్న ఐఎన్‌టీయూసీ జాతీయ కార్యదర్శి బి. జనక్ ప్రసాద్....



రామగుండం:(జనం రిపోర్టర్) :రామగుండం:ఏప్రిల్ 14. బొగ్గు గనుల రంగంలో జస్ట్ ట్రాన్సిషన్ (న్యాయమైన మార్పు) అంశం పై కోల్‌కతా లో జరిగిన అంతర్జాతీయ సమావేశంలో పాల్గొన్న ఐఎన్‌టీయూసీ జాతీయ కార్యదర్శి బి. జనక్ ప్రసాద్.ఈ సమావేశంలో వారు మాట్లాడుతూబొగ్గు ఆధారిత శక్తి ఉత్పత్తిలో క్రమంగా తగ్గుదల చోటు చేసుకుంటున్న ప్రస్తుత తరుణంలో, ఉద్యోగుల భద్రత, వేతనాలు, సామాజిక రక్షణ, మహిళలు ప్రేక్యారియస్ (తాత్కాలిక) వర్కర్ల హక్కులు వంటి అంశాలను ప్రభుత్వం, కార్మిక శాఖ, యజమానులు సమన్వయంగా ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు. జస్ట్ ట్రాన్సిషన్ ప్రక్రియలో కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం శక్తివంతమైన ట్రేడ్ యూనియన్ల కూటమిని ఏర్పరచాలనీ, గనుల్లో పనిచేసే ప్రతి కార్మికుడి గొంతు ప్రభుత్వానికి వినిపించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.జనక్ ప్రసాద్ పేర్కొన్న ముఖ్యమైన అంశాల్లో ముఖ్యంగా, "కార్మికులకు సరైన శిక్షణ, పునర్నిర్మాణ అవకాశాలు, కుటుంబ రక్షణ, భవిష్యత్తు ఉద్యోగ భద్రత" వంటి అంశాలను ప్రభుత్వానికి తగిన విధంగా సూచించాల్సిన అవసరం ఉందని వివరించారు.ఈ సమావేశంలో వారితో పాటు ఇండస్ట్రియాల్ అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ శ్రీ కాన్ మట్సుజాకి, ఐఎన్ఎంఎఫ్ జనరల్ సెక్రటరీ శ్రీ ఎస్.క్యూ.జామా, ఐటీయూసీ-ఏపి డైరెక్టర్ డాక్టర్ ఫహిముద్దీన్ పాషా, హెచ్ఎంఎస్ ప్రతినిధి శ్రీ జావేద్ అఖ్తర్ తదితరులు పాల్గొన్నారు.

## రామగుండంలో ఘనంగా జయంతి వేడుకలు... అంబేద్కర్ ఆశయాల గురించి ఎమ్మెల్యే ప్రసంగం.... ప్రజల సమస్యలు, అభిప్రాయాలను సేకరించిన ఎమ్మెల్యే.... కాంగ్రెస్ నాయకులు, యువజన, మహిళా విభాగాల సత్సహకారం...



రామగుండం:(జనం రిపోర్టర్) :రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్ రాజ్ ఠాకూర్ సోమవారం మున్సిపల్ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో... నిర్వహించిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ. జయంతి వేడుకల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన విభాగం ప్రతినిధులు, మహిళా కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకను విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎం.ఎస్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ...డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాణంలో, సామాజిక సమానత్వ సాధనలో అమూల్యమైన సేవలు అందించారు. ఆయన ఆశయాలను అనుసరించి సమాజ అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ సమాన హక్కులు, సమానావకాశాల కోసం కట్టుబడి ఉంటుంది అని పేర్కొన్నారు.అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పుష్పమాలలతో నివాళులు అర్పించి, ప్రజల అభిప్రాయాలు, సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమం సజావుగా, ఉత్సాహభరితంగా సాగింది. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు మున్సిపల్ కమిషనర్ అరుణశ్రీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తాజా మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు ఉన్నారు.

## మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్



వనపర్తి జిల్లా ప్రతినిధి/ (జనం రిపోర్టర్) : బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలో కలెక్టర్ ఆదర్శ్ సురభి సమక్షంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు అధికారులు ప్రజాప్ర పూలమాలలు వేసి ఘనంగా ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు తుడి మెగా రెడ్డి తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మహబూబ్నగర్ ఉమ్మడి జిల్లా డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు. జాతీయ మాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు మహనీయుల కమిటీ ఉపాధ్యక్షులు మాదారి భోజరాజు, కార్యవర్గ సభ్యులు బండారు రాజ్ కుమార్ మాదారి రఘురాం కురిటి రమేష్ చారగుండ్ల మూర్తి మాదారి శ్రీనివాసులు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు. అందులో భాగంగా తదుపరి దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో అంబేద్కర్ జయంతి వేడుకల్లో భాగంగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పెదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య జిల్లా షెడ్యూల్డ్ కులాల సంస్థ ఎక్స్క్యూటివ్ డైరెక్టర్ శ్రీ మల్లికార్జున ఆర్డీఓ మున్సిపల్ కమిషనర్ మరియు సంఘాల నాయకులు పాల్గొని బాబాసాహెబ్ అంబేద్కర్ గారికి జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాలలతో అలంకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కుక్కల గూడూరు గ్రామంలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకలు....

### ముఖ్య అతిథి గా పాల్గొన్న ఎమ్మెల్యే...



రామగుండం(జనం రిపోర్టర్) :రామగుండం:ఏప్రిల్ 14.సోమవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కుక్కల గూడూరు గ్రామంలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొనటం చాలా సంతోషం గా భావిస్తున్నాను.సామాజిక న్యాయం, సమానత్వం కోసం, సమాజంలోని రుగ్మతలపై అంబేద్కర్ తన చివరి శ్వాస వరకు పోరాడారు.రాజ్యాంగ ఫలాలతో బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో అంబేద్కర్



వెలుగులు నింపారు.భారత రాజ్యాంగ నిర్మాతగా, స్వంతంత్ర భారత తొలి న్యాయశాఖ మంత్రిగా , స్వాతంత్రోద్యమ వీరుడిగా... ఆధునిక భారత సమాజ నిర్మాణానికి పునాదులు వేశారు.దేశానికి ఆయన అందించిన సేవలు నిరుపమానం అసమానతలు లేని సమాజం కోసం ఆయన అనునిత్యం పరితపించారు.దేశంలోని పౌరులందరికీ సమానత్వం, గౌరవం కల్పించాలని పరితపించి, అణగారిన వర్గాల సంక్షేమం కోసం సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా గళమెత్తిన ఉద్యమకారుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్,మాజీ సర్పంచులు ఎంపీటీసీలు, కోఆర్డినేటర్, గ్రామ అధ్యక్షులు మాజీ ఎంపీపీ, సింగల్ విండో చైర్మన్, ఎస్సీ సెల్, బిసి సెల్, యూత్ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్లో పెగడపల్లి



నారాయణ దళిత సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్134వ. జయంతి వేడుకలు....

పెద్దపల్లి జిల్లా,(జనం రిపోర్టర్) : రామగుండం శాసనసభ్యులు శ్రీ ఎం.ఎస్ రాజ్ ఠాకూర్ ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్లో పెగడపల్లి నారాయణ దళిత సంఘం ఆధ్వర్యంలో.. నిర్వహించిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ. జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సింగరేణి ఉద్యోగులు, ప్రాంతీయ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని డాక్టర్ అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా ఎం.ఎస్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ,"డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ మన భారత రాజ్యాంగ నిర్మాతలు మాత్రమే కాకుండా, సామాజిక సమానత్వం, దళిత హక్కుల పరిరక్షణ కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు. ఆయన ఆశయాల బాటలో ప్రతి ఒక్కరు నడవాలి. ఈ సమాజాన్ని అన్ని వర్గాల అభివృద్ధికి తోడ్పడేలా మార్పులు తీసుకురావాలి" అని అన్నారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.అంతకు ముందు డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పుష్పార్చన చేసి, మౌనంగా నివాళులు అర్పించారు.



## యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## సి ఎస్ ఆర్ నిధుల తో పవర్ ఇన్వెర్టర్ లను బహుకరణ



బాపట్ల జిల్లా:-(జనం రిపోర్టర్) :నవభారత రాజ్యాంగ నిర్మాత "భారతరత్న" బాబాసాహెబ్ డాక్టర్. బి.ఆర్.అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా బాపట్ల పట్టణంలోని ప్రభుత్వ బదిరు ల ఆశ్రమ పాఠశాల నందు పవర్ ఇన్వెర్టర్ లను బహుకరణడాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా సి ఎస్ ఆర్ నిధుల క్రింద యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నరసరావుపేట రీజినల్ హెడ్ టీ మాధురి ఆధ్వర్యంలో వెదుళ్లపల్లి శాఖ ద్వారా స్థానిక ప్రభుత్వ బదిరు ల ఆశ్రమ పాఠశాల నందు పవర్ ఇన్వెర్టర్ లను బహుకరించటం జరిగినది. ఈ సందర్భంగా విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ వారు ఉన్నత స్థాయి కి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో చీఫ్ మేనేజర్ ఎస్ సునీల్బాపట్ల యల్.డి.యం కే శివ కృష్ణ,బాపట్ల యూనియన్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ టి కమలాకర్, వెదుళ్లపల్లి శాఖ మేనేజర్ పి విజయ్ సందీప్,మార్కెటింగ్ మేనేజర్ వి.అవినాష్ మరియు బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ డి ఎస్ రజియా మరియు సిబ్బంది యూనియన్ బ్యాంక్ వారికి ధన్యవాదాలు తెలియచేసినారు..

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



మొగల్తూరు ఏప్రిల్ 14 జనం రిపోర్టర్: డాక్టర్ బి అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలను మొగల్తూరు సర్పంచ్ పడవల. మేరీ సత్యనారాయణ ఆధ్వర్యంలోసోమవారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బోనం.నరసింహరావు, వార్డ్ మెంబర్లు పెంకి. చంటి,మెట్ల రాంబాబు, కైలా బుజ్జి, ముక్కు గోపాలకృష్ణ, మద్దూరు పెద్దిరాజు, కొండ ఆదాము, కార్యదర్శి ముచ్చర్ల నాగేశ్వరావు, సచివాలయ కార్యదర్శి లు లుపాల్గొన్నారు

## వైకాపా మండల కన్వీనర్ నరసింహారెడ్డిని పరామర్శించిన వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ ఈరలక్కప్ప



మడకశిర ( జనం రిపోర్టర్):కర్ణాటక ప్రాంతం తుమాకుర్ లో వినాయక హాస్పిటల్ లో వైఎస్ఆర్సిపి రోల్ల మండల కన్వీనర్ నరసింహారెడ్డిని సోమవారం ఉదయం ఆగలి మండలం ఇరిగేపల్లి గ్రామం వద్ద బైక్ ఢీకొనడంతో తలకు గాయం తగలడంతో తుమాకుర్ లో వినాయక హాస్పిటల్ అడ్మిట్ అయినా విషయం తెలుసుకున్న వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ ఈరాలక్కప్ప వినాయక హాస్పిటల్ లో నరసింహారెడ్డి చికిత్స పొందుతున్న వారిని పరామర్శించిన అధైర్యం పడవద్దు అండగా మేము ఉంటామని ధైర్యం నింపారు త్వరలో కోరుకోవాలని కోరారు మడకశిర వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఈరలక్కప్పతో పాటు రొల్ల జడ్పిటిసి సభ్యులు అనంతరాజు,మందలపల్లి సర్పంచ్ అశ్వత్ ,మంతేష్ ,రవికుమార్ ,శేఖర్,నాగరాజు, యంజార్ గౌడ, గీరీష్, తదితరులు పాల్గొన్నారు

## భారత రాజ్యాంగ రూపుకర్త

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు అనుసరించాలి



రేపల్లె మభారత రాజ్యాంగ రూపకర్త బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరగని కృషి చేసిన మహానుభావుడు గొప్ప సంఘసంస్కర్త స్వాతంత్ర సమరయోధుడు భారతరత్న డా" బి.ఆర్.అంబేద్కర్లి గారి జయంతి సందర్భంగా రేపల్లె మిషన్ కాంపౌండ్ యూత్ ఆధ్వర్యంలో బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని యూత్ సభ్యులు మనోజ్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో భారతదేశానికి ఒక గుర్తింపు తెచ్చిన మేధాది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్న ఏ దేశమైనా విద్య ద్వారానే అభివృద్ధి చెందుతుందని తాటిచెప్పిన వ్యక్తి అంబేద్కర్ అన్నారు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలంటే దళిత పీడిత ప్రజలు తప్పనిసరిగా తమ పిల్లలకు విద్య బుద్ధులు నేర్పించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అంబేద్కర్ సూచించారు అన్నారు అంటరానితనాన్ని రూపుమాపేందుకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణ య మన్నారు రాజ్యాంగం ద్వారానే అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం కలిగిస్తూ రాజ్యాంగం లో రాజ్యాధికారం సాధించేందుకు పాటలు విశారన్నారు వారి బాటలో నడవాలని ప్రజలకు సూచించారు ఈ కార్యక్రమంలో సముద్రాల ప్రభు కిరణ్ పైలట్ కమల్ దీపక్ ఆంటోనీ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు



## భారత రాజ్యాంగ నిర్మాత,

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా



పెదకాకాని( జనం రిపోర్టర్): ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త. అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేసిన.డా. బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 134 వ జయంతిలి సందర్బంగా పెదకాకాని మండలం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పెదకాకాని మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలు మాలలు వేసి ఘన నివాళులు అర్పించినారు. ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ కలలుగన్న సమసమాజాన్ని సాధించుకుందాం అని ఆధునిక భారత సమాజ నిర్మాణానికి పునాదులు వేసిన..అంబేద్కర్ దేశసేవను స్మరించుకుందాం అనిదళితాభ్యుదయానికి అందరం పునరంకితమవుదాం అన్నారు. అనంతరం నాయకులు యువజన నగర్, వెంగళరావు నగర్, పాతూరు వాటర్ ట్యాంక్ దగ్గర వున్న అంబేద్కర్ విగ్రహానికి పూలు మాలలు వేసి ఘన అర్పించి అనంతరం కేక్ కట్టింగ్, స్విట్లు పంచినారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం, మండలం, గ్రామం నాయకులు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, వార్డు నెంబర్లు, పార్టీ అనుబంధ కమిటీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామగుండం ఎన్టిపిసి లో

## డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కు ఘనంగా నివాళులు వేడుకలు...



రామగుండం:( జనం రిపోర్టర్):రామగుండం: ఏప్రిల్ 14. భారత్ రత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అంబేద్కర్ పార్క్, పిటిఎస్, ఎన్టిపిసి లో వేడుకలు రామగుండంలో ఎంతో గౌరవం ఉత్సాహంతో జరుపుకున్నారు. అలోక్ కుమార్ త్రిపాఠి, జిఎం (ఓ అండ్ ఎం) ఈ సందర్భంగా చీఫ్ అతిథిగా పాల్గొన్నారు.తన ప్రసంగంలో త్రిపాఠి డాక్టర్ అంబేద్కర్ సమానత్వం, ఐక్యత, సామాజిక న్యాయం గురించి దృష్టిని అనుసరించాల్సిన అవసరాన్ని వివరించారు . భారతదేశం ఒక అవరోధం తక్కువ, ప్రగతిశీల భవిష్యత్తు వైపు కదులుతున్నప్పుడు, డాక్టర్ అంబేద్కర్ వంటి దూరదృష్టి గలవారికి నిజమైన నివాళి సమిష్టి సహకారం ద్వారా వారి కలలను వాస్తవికంగా మార్చడంలో ఉంది.సెంట్రల్ ఎన్బిసి నాయకుడు, బాబర్ సలీం పాషా, ఈ సమావేశాన్ని ఉద్దేశించి, బాబా సాహెబ్ యొక్క ఆదర్శాలను గ్రహించటానికి ఐక్యత, సోదరభావం కోసం పిలుపునిచ్చారు. అతను భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో డాక్టర్ అంబేద్కర్ యొక్క కీలక పాత్రను హైలైట్ చేశాడు, బలమైన ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది వేశాడు.ఈ వేడుక డాక్టర్ బి.ఆర్ యొక్క జీవితం, వారసత్వంపై ప్రతిబింబించే క్షణం. అంబేద్కర్, కలుపుకొని, సమానమైన సమాజం కోసం కష్టపడటానికి అందరినీ ప్రేరేపిస్తుందితెలిపారు.ఈ కార్యక్రమానికి బి.కె. సిక్దార్, హెూహ్రా, ఎన్టిపిసి ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్, ఎన్టిపిసి మజ్దోర్ యూనియన్ (ఎన్ఎంయు), ఎన్టిపిసి ఎగ్జిక్యూటివ్ అసోసియేషన్ ఆఫ్ రామగుండం %ఆ% తెలంగానా (సమీపంలో), ఎన్టిపిసి సిఐఎస్ఎఫ్ ఉద్యోగులు, వారి కుటుంబాలు, పాల్గొన్నారు.



## కూటమి నాయకుల ఆధ్వర్యంలో

## ఘనంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



వేలేరుపాడు( జనం రిపోర్టర్):డాక్టర్ బి ఆర్, అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా వేలేరుపాడు ప్రధాన కూడలి లోని ఆటో స్టాండ్ సెంటర్ లో గల అంబేద్కర్ విగ్రహానికి జనసేన ప్రధాన కార్యదర్శి మేచినేని సంజయ్, భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ఓలేటి, బాలకృష్ణ ఇరువురు కలిసి పూల మాల వేసి నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి దేశంలోని బడుగు, బలహీన వర్గాలకు ఆశాజ్యోతిగా మారారని, ముఖ్యంగా అణగారిన వర్గాలకు ఉన్నత స్థాయిని రాజ్యాంగం ద్వారా కల్పించారని కొనియాడారు, అన్నీ వర్గాలకు సమానంగా చట్టాన్ని మలిచారని గుర్తు చేశారు, బీజేపీ మండల అధ్యక్షులు బాలకృష్ణ మాట్లాడుతూ అంబేద్కర్ వ్యక్తి కాదు అన్నీ కులాల శక్తి అని, ఈరోజు స్వేచ్ఛా వాయువులు పీల్చుకుంటున్నాం అంటే ఆ ఘనత అంబేద్కర్ దే అని అన్నారు, రాజ్యాంగంలో పొందు పరచిన హక్కులు సామాన్య జనాలకు ఒక ఆయుధం లాంటివని, రాజ్యాంగం గురించి ప్రతి ఒక్కరు తెలుసు కోవాలని ఆ మహనీయుడు కోరిక అని,అణగారిన బ్రతుకుల్లో వెలుగులు నింపిన మహానుభావుడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు, అంబేద్కర్ కి బీజేపీ ప్రభుత్వం భారత రత్న ఇచ్చి అత్యంత గౌరవంఇచ్చిందన్నారు, మరియు ఈ కార్యక్రమం లో బీజేపీ ప్రధాన కార్యదర్శి సారె, బాబ్జి, మరియు ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షులు కురిమెళ్ల, శ్రీను, అంజి బాబు, ప్రసాద్ నాయుడు, రమేష్, ముత్తు, జనసేన ప్రధాన కార్యదర్శులు, సంయుక్త కార్యదర్శులు భాను ప్రకాష్, శివరామ్ ప్రసాద్, చంటి, సాయి, వెంకట్, వంశీ, వీరాస్వామి,శ్రీని వాస్, వెంకీ, రవీంద్ర రెడ్డి, ప్రవీణ్, శంకర్, నవీన్, పండు,మొదలైన వారు పాల్గొన్నారు.

## రామగుండం కమిషనరేట్ లో

## అంబేద్కర్ ఘనంగా జయంతి వేడుకలు...



రామగుండం:( జనం రిపోర్టర్):రామగుండం:ఏప్రిల్ 14. భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అణగారిన వర్గాల సంక్షేమం కోసం అంబేద్కర్ చేసిన కృషిని మరువలేనిదని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు. దీర్ఘదృష్టితో దేశ భవిష్యత్తును ఊహించి, దార్శనికతతో రాజ్యాంగాన్ని రూపొందించి భావి తరాలకు స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. అంబేద్కర్ జీవితం నుండి ప్రేరణ పొంది, రాజ్యాంగంలో పొందుపరచబడిన సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం యొక్క విలువలను



నిలబెట్టడానికి వారిని ఆదర్శంగా స్ఫూర్తిగా తీసుకోవాలని, అంబేద్కర్ ఆశయాలను సాకారం చేయడానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అణగారిన వర్గాల కోసం జీవితకాలం పోరాడిన దార్శనికుడు అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, ఆర్ఐ దామోదర్, శ్రీనివాస్, వామన మూర్తి,సిసి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## కేపీ పాలెం లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



మొగల్తూరు ఏప్రిల్ 14 జనం రిపోర్టర్: మండలం లోని కేపీ పాలెం హై స్కూల్ సెంటర్ నందు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జన్మదిన వేడుకలు సోమవారం వైఎస్ఆర్సిపి ఎస్సి సెల్ నరసాపురం నియోజవర్గ అధ్యక్షుడు కోడెల్లి వెంకట్రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పెంద్ర వీరన్న ముఖ్యఅతిథిగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమానులు వేసి నివాళులర్పించి కేక్ కట్ చేసిన అనంతరం మాట్లాడారు. కార్యక్రమంలో భాగంగా సీనియర్ దళిత నాయకుడు కారుమంచి రాజయ్యను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కడలి సోంబాబు, ఎంపీటీసీ దొంగ సత్యనారాయణ, మాజీ సర్పంచ్ మేళం బన్ను, మాజీ ఏఎంసి చైర్మన్ కొల్లబత్తుల రవికుమార్, పడవల సత్యనారాయణ, లక్కవరపు భాస్కరరావు, లక్కవరపు సామ్యూల్ రాజు, కారు మంచి జీవరత్నం, అందే తాత, సవరపు నాని, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందుతున్న

## హెూంగార్డ్ కి సీపీ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు...



రామగుండం:( జనం రిపోర్టర్):రామగుండం:ఏప్రిల్ 14. పోలీస్ శాఖలో గత 41 సం,, లుగా హెూం గార్డ్ గా హెచ్జి నెం. 130, జి. రాజలింగు,, బెల్లంపల్లి సబ్ యూనిట్ నందు విధులు నిర్వహించడం జరిగింది. ఇట్టి హెూంగార్డ్ సోమవారం ఉద్యోగ విరమణ పొందుతున్న సందర్బంగా, రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా కమీషనర్ కార్యాలయంలో పూలమాల వేసి, శాలువా తో సత్కరించి జ్ఞాపిక ను అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఆర్ఐ హెూం గార్డ్స్ వామన మూర్తి ఉన్నారు.

## : పొన్నూరులో అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం..



పొన్నూరు ( జనం రిపోర్టర్):గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణం అగ్నిమాపక కేంద్రంలో సోమవారం అగ్నిమాపక వారోత్సవాలు కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ అధికారి కే .ప్రసాదరావు పాల్గొని ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ19 44 సంవత్సరం ఏప్రిల్ 14న బొంబాయి వాడరేవులో ఆయుధాలు గన్ పౌడర్ పేలిపోయి 339 మంది ప్రజలతోపాటు 66 మంది అగ్నిమాపక సిబ్బంది చనిపోయారని పేర్కొన్నారు. వారి సంస్మరణార్థం ప్రతి ఏప్రిల్ 14న అగ్నిమాపక దినోత్సవాలు దేశవ్యాప్తంగా జరుపుకుంటారని తెలిపారు. ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు వారోత్సవాలు జరుగుతాయని తెలిపారు. ప్రమాదాల నివారణ తీసుకొను జాగ్రత్త చర్యలను ఆయన వివరించారు. అనంతరం వాసవి క్లబ్ పొన్నూరు వారితో కలిసి అగ్నిమాపక వారోత్సవాల గోడపత్రికను ఆవిష్కరించారు. అగ్నిమాపక శాఖ సిబ్బందితోపాటు వాసవి క్లబ్ అధ్యక్షుడు కొత్తూరి హరి వంశీకృష్ణ, ప్రధాన కార్యదర్శి పల్ల పోతు గణేష్, కోశాధికారి పోలిశెట్టి విజయ్ కుమార్, సభ్యులు పాల్గొన్నారు

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడు

## సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు,

## సమతా ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం ప్రమీల నగేష్.....



రామగుండం( జనం రిపోర్టర్):రామగుండం: ఏప్రిల్ 14. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడని, ఆయన్ని కేవలం ఒక కులానికో ఒక మతానికి అన్వయించకూడదని, సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం ప్రమీల నగేష్ అన్నారు. ఈ మేరకు సోమవారం ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం, సమతా సైనిక దళ్, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకలకు హాజరై అంబేద్కర్ విగ్రహానికి, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అంబేద్కర్ జన్మదినం పండుగలా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని, ఎల్లప్పుడూ ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని తెలిపారు. చిన్న వాళ్ళ నుంచి పెద్ద వాళ్ళ వరకు అందరికీ అంబేద్కర్ స్ఫూర్తి ప్రదాయకుడు.చిన్న వాళ్ల నుండి ముసలివార్ల వరకు ఆయన ప్రతి ఒక్కరికి స్ఫూర్తిని ఇచ్చాడు, అంబేద్కర్ జయంతి నాడు ఏ రంగానికి సెలవు ఇచ్చిన పాఠశాలలకు మాత్రం సెలవు ఇవ్వకుండా పాఠశాలలు నడపడం వల్ల విద్యార్థులకు విద్యాసముపార్జన జరుగుతుందన్నారు. దీనివల్ల ఎంతోకొంత విషయ పరిజ్ఞానం విద్యార్థులకు అందుతుందన్నారు. ఆయన జయంతి నాడు ఆయా పాఠశాలల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు అంబేద్కర్ యొక్క బాల్య, జీవిత చరిత్ర విద్య కోసం ఆయన పరితపించిన తీరు ప్రతి ఒక్క విద్యార్థి గ్రహిస్తాడు అని తెలిపారు, అంబేద్కర్ తన చిన్నతనం నుండి ఎన్నో చిత్కారాలను అవమానాలను ఎదుర్కొన్నారని. అయినా కూడా మొక్కవోని దీక్షతో పట్టుదలతో అనుకున్నది సాధించి మనందరి చీకటి బ్రతుకుల్లో వెలుగులు నింపి అందరికీ స్ఫూర్తి ప్రదాత అయ్యారని తెలిపారు. విద్య అనేది ఉద్యోగానికి కొల మానం కాదని, విద్య వల్ల జ్ఞాన సంపాదన జరుగుతుంది కాబట్టి ప్రతి ఒక్కరు చదువుకున్నప్పుడే జ్ఞానం పొందేందుకు సాధ్యమవుతుందన్నారు. డాక్టర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి అని, ఆయన ఎవరు చదవనని పుస్తకాలు చదివి తన ఇంటిని గ్రంథాలయంగా మార్చిన గొప్ప నాయకుడని అన్నారు. లండన్ యూనివర్సిటీ కొలంబియా యూనివర్సిటీలలో చదివి పట్టభద్రుడయ్యారని, ఆయన తన విద్యాభ్యాసంలో 18 డిగ్రీలను పూర్తి చేశారని తెలిపారు. అందుకే ప్రపంచం అంబేద్కర్ ని గ్రామ జ్యోతిగా కొనియాడుతున్నదన్నారు. మన దేశ పౌరులు కావడం నిజంగా మన అందరి అదృష్టంగా భావించాలని, స్త్రీల అభ్యున్నతి కోసం సమానత్వం కోసం ఆయన రాజ్యాంగ సభలో హిందూ కోడ్ బిల్లును ప్రవేశపెట్టి సభ్యులు అడిగినా అనేక ప్రశ్నలకు సమాధానం ప్రచారం చెప్పారు. ఆయన చేసిన కృషికి మహిళలందరూ నేడు స్వేచ్ఛగా స్వతంత్రంగా జీవిస్తూ అన్నీ రంగాలలో దూసుకుపోతున్నారన్నారు. ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఆయుధంగా అందించారని, ఆయనకు ఆజన్మాంతం మనమంతా రుణపడి ఉంటామని, మనం ఏమి ఇచ్చినా కూడా ఆ మహానుభావుని రుణం తీర్చుకోలేనిమని, అందుకే ఆయన యొక్క ఆశయాలను ముందుకు తీసుకువెళ్లడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ సంఘం నాయకులు, సమత

## ఈతేరులో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



బాపట్ల (జనం రిపోర్టర్): బాపట్ల జిల్లా బాపట్ల మండలం ఈ తేరు గ్రామంలో సోమవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకల్లో గ్రామ అంబేద్కర్ యూత్ ప్రెసిడెంట్ మేకతోటి రాజేష్ అంబేద్కర్ యూత్ నాయకులతో పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించి శుభాకాంక్షలు తెలిపారు. దళిత బలహీన వర్గాల అభ్యున్నతి కోసం రాజ్యాంగాన్ని రచించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని మేకతోటి రాజేష్ కొనియాడారు. దళితుల అణగారిన వర్గాల కోసం ఆయన చేసిన సేవలను కార్యక్రమంలో వివరించారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, అంబేద్కర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.



EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com